ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275


# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 03-04- 2025 సంపుటి: 16 , సంచిక: 03, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada




## నేటి వరకు చెట్లు నరకడం ఆపండి

**400 ఎకరాల్లో చెట్ల నరికివేత చేపట్టొద్దు**
**కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టు ఆదేశం**
**తదుపరి విచారణ నేటికి వాయిదా**

హైదరాబాద్, ఏప్రిల్ 2 (ప్రజాకలం ప్రతినిధి): కంచ గచ్చిబౌలి భూముల్లో గురువారం వరకు పనులు ఆపాలని ఆదేశించింది హైకోర్టు. నగరంలోని కంచ గచ్చిబౌలి భూములపై వట ఫౌండేషన్, హెచ్సీయూ విద్యార్థులు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై తెలంగాణ హైకోర్టులో వాదనలు కొనసాగాయి. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 3వ తేదీకి వాయిదా వేసింది.

తరువాయి 2వ పేజీలో...

## రిజర్వేషన్లకు 42%
# పర్మిషన్ ఇవ్వాలి

**లేకుంటే ఈ ఉద్యమం నిప్పు రవ్వై దేశమంతా పాకుతది**

- పరేడ్ గ్రౌండ్లో 10 లక్షల మందితో సభ పెడుతాం
- మేం మీ గుజరాత్ లో అమలు చేయమంటలేం
- ఢిల్లీలో కుర్చీ అడగలే.. ఎర్రకోటపై జెండా ఎగరేస్తమనలే
- తెలంగాణలో అమలు చేసుకుంటమంటున్నం
- మా డిమాండ్‌కు దిగి రావాలి.. లేదా సీటు దిగిపోవాలి
- లేకుంటే మీరెట్లా అధికారంలో ఉంటరో చూస్తం
- ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయా త్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు నియమించామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇల్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు.

**రాహుల్ మాట ప్రకారం**

బీసీలకు 42% రిజర్వేషన్ల తీర్మా నం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా

తరువాయి 2వ పేజీలో...

## 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత
# రాష్ట్ర ప్రభుత్వానిదే..

**కాంగ్రెస్ చేతగానితనాన్ని కేంద్రంపై రుద్ది తప్పించుకోవాలనుకుంటున్నారు**

- 42 శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలే లబ్ది పొందుతారు
- బీసీలు సహా తెలంగాణ సమాజమంతా కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పడం ఖాయం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



హైదరాబాద్, ఏప్రిల్ 2 (ప్రజాకలం ప్రతినిధి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ప్రకారం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం సొంతంగా డెడికేషన్ కమిషన్ వేసుకుని చట్ట ప్రకారం బీసీ రిజర్వేషన్లను అమలు చేసుకునే అధికారం ఉంది అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఆనాడు నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంటేనే అమలు చేస్తామని చెప్పలేదు కదా? ఆ హామీ ఇచ్చేటప్పుడు మోదీ ప్రభుత్వాన్ని సంప్రదించలేదు కదా? మరి ఇప్పుడెందుకు మోదీ ప్రభుత్వంపై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారని ప్రశ్నించారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకొని షో చేయడం కాదు... ఆ రాజ్యాంగంలో ఏముందో అర్థం చేసుకొని అమలు చేయాలనే ఇంగిత జ్ఞానం కాంగ్రెస్ నేతలకు లేదు. నిజానికి రాష్ట్రంలో కాంగ్రెస్ కు స్పష్టమైన మెజారిటీ ఉంది. బీఆర్ఎస్ సపోర్ట్ కూడా ఉంది.

తరువాయి 2వ పేజీలో...

## రాజ్యాంగ పరిరక్షణ
# కోర్టుల విధి

- నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కు చెప్పలేమా
- నాలుగేండ్లు నిర్ణయం తీసుకోకున్నా ఊరుకోవాలా?
- ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో జస్టిస్ గవాయ్
- స్పీకర్ కు ఫిర్యాదు చేసిన వారంలోపే పిటిషన్లు వేశారు
- స్పీకర్ తరఫున వాదనలు వినిపించిన ముకుల్ రోహిత్గీ
- ఉప ఎన్నికలు రావంటూ సీఎం అసెంబ్లీలో ప్రకటించారన్న కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది సుందరం
- కేసు విచారణ నేటికి వాయిదా వేసిన సుప్రీంకోర్టు



ఢిల్లీ: ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నాలుగేళ్లు చర్యలు తీసుకోకపోయినా కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయని జస్టిస్ బీఆర్ గవాయ్ బెంచ్ తెలిపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారిన కేసు విచారణ సుప్రీంకోర్టులో జరిగింది. స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహతీ వాదనలు వినిపించారు. స్పీకర్కు రాజ్యాంగం కల్పించిన విశేషాధికారాలను కోర్టులు హరించలేవని అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## మరో 15 రోజుల్లో ఎస్ ఎల్ బి సీ
# సహాయక చర్యలు పూర్తి

- పగలు రాత్రి తేడాలేకుండా సహాయక చర్యలు
- మృతుల కుటుంబాలకు త్వరలో నష్టపరిహారం
- రెండున్నర ఏళ్లలో ఈ కాలువ ద్వారా రైతులకు సాగునీరు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ శ్రీశైలం ఏప్రిల్ 2 (ప్రజాకలం ప్రతినిధి): శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ( ఎస్ .ఎల్. బి. సి) టన్నెల్‌లో జరిగిన ప్రమాదానికి సంబంధించి మరో 10 -15 రోజులలో సహాయక చర్యలు పూర్తవుతాయని, నల్గొండ - ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసే కృష్ణానదీ జలాలు మరో రెండున్నర సంవత్సరాలలో అందుబాటులోకి రానున్నాయని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఎస్ .ఎల్. బి. సి టన్నెల్ ప్రమాదస్థలాన్ని పరిశీలించిన అనంతరం శ్రీశైలంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు టన్నెల్‌లో సహాయక చర్యలు వేగంగా సాగుతున్నాయని , మరో 105 -110 మీటర్ల మేర త్రవ్వకాలు పూర్తయితే సమస్య ఓ కొలిక్కి వస్తుందని తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 250 మీటర్ల మేర రాయి, బంకమన్ను కారణంగా అడ్డంకి ఏర్పడింది. గడచిన 40 రోజులుగా 700-800 మంది వివిధ సంస్థలకు చెందిన నిపుణులు పగలు రాత్రి అధికారుల పర్యవేక్షణలో పనిచేశారు. ప్రస్తుతం 550-560 మంది అత్యాధునిక పరికరాలతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. టన్నెల్ లో భారీ డ్రిల్లింగ్ యంత్రానికి ఇనుము, ఇతర వస్తువులు అతుక్కుపోవడం వలన అక్కడ బురద తొలగింపు కష్టసాధ్యంగా, ప్రమాదకరంగా మారింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన సహాయక చర్యలు చేపట్టేవారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశాం. కలెక్టర్, ప్రత్యేక పర్యవేక్షణాధికారి శివశంకర్ లోతేటి, విపత్తు నిర్వహణాధికారి, ఎస్పీ తదితరులు అన్నివేళలా అందుబాటులో ఉండేలా సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సంఘటనలో ఇంతవరకు ఇరువురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మిగలిన వారి కుటుంబాలకు నష్టపరిహారం అందేలా కలెక్టర్‌కు ఆదేశాలు అందాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో టన్నెల తవ్వకం సందర్భంగా భవిష్యత్‌లో ఎటువంటి నష్టాలు వాటిల్లకుండా సంపూర్ణ చర్యలు చేపడతాం. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఆలోచనలతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ద్వారా ఈ ఇందిరమ్మ పభుత్వ హయాంలోనే సాగునీటిని అందిస్తాం ఫిబ్రవరి 22వ తేదీన ఎస్ఎల్బీసీ సొరంగ ప్రమాదం జరిగింది. ఎనిమిది మంది కార్మికులు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. సొరంగంలో కూలిన రాళ్లు, టీబీఎం విడిభాగాలను వెల్డింగ్ చేసి బయటకు తీస్తున్నారు, ఎప్పటికప్పుడు అక్కడ పేరుకున్న మట్టి, రాళ్ల దిబ్బలు, పూడిక, ఊట నీటిని బయటకు తొలిగిస్తున్నారు. ఇన్లెట్ వైపు నుంచి సొరంగంలో 14 కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగినందున గాలి, వెలుతురు తక్కువగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడం సంక్లిష్టంగా సాగుతోంది. ఏదిఏమైనా ఈ సంఘటనలో ప్రాణ నష్టం జరగడం దురదృష్టకరమని మంత్రి పొంగులేటి విచారం వ్యక్తం చేశారు. ఇలా ఉండగా పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి సతీ సమేతంగా శ్రీశైలం భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి వారి దర్శనం చేసుకున్నారు.


## మహిళలు ఆర్థికంగా ఎదగడానికే
# వడ్డీ లేని రుణాల మంజూరు

**పదిమందికి ఉపయోగపడే విధంగా ఎదిగిన స్వయం సహాయక సంఘాలు**
**మహిళల చేతిలో డబ్బు ఉంటే కుటుంబం గ్రామం బాగుపడుతుంది**
**వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి సీతక్క**



ములుగు : మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నదని, నేడు స్వయం సహాయక సంఘాలు 10 మందికి సహాయపడే విధంగా ఎదిగాయని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి ఇంట్లోని మహిళా చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబంతో పాటు ఆ గ్రామం బాగుంటుందని అభిప్రాయ పడ్డారు. బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే నిర్వహించిన సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ, డి ఆర్ డి ఓ సంపత్ రావు అధ్యక్షతన జరిగే ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సెర్ప్ సీ ఈ ఓ దివ్య, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇప్పటివరకు 250 వందల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని, రాష్ట్రంలో 67 లక్షల మంది డ్వాక్రా గ్రూప్ మహిళలు ఉన్నారని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...



## వక్ఫ్ బిల్లుపై మైనార్టీల్లో అపోహలు సృష్టిస్తున్నారు: హెూంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ: వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై లోక్ సభలో జరిగిన చర్చలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మాట్లాడారు. వక్ఫ్ బిల్లు అంశంపై విపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నాయని అన్నారు. వక్ఫ్ బిల్లుకు మెజారిటీ వర్గాల మద్దతు ఉందని, వక్ఫ్ బిల్లు అతిపెద్ద సంస్కరణ అని తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగబద్ధమేనని, కొన్ని పార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంకు రాజకీయలకు వాడుకుంటున్నాయని హెూంమంత్రి అమిత్ షా అన్నారు. వక్ఫ్ బిల్లు పై మైనార్టీల్లో అపోహలు సృష్టిస్తున్నారని, తెలంగాణ, హరియాణా, యూపీ వంటి రాష్ట్రాల్లో వక్ఫ్ భూములపై కేసులు ఉన్నాయన్నారు. వక్ఫ్ ఆస్తులను ప్రార్థన, ధార్మిక కార్యక్రమాలకు వినియోగిస్తే ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. వక్ఫ్ భూములను అక్రమాలకు ఉపయోగిస్తే చర్యలు ఉంటాయని, వక్ఫ్ ఆస్తులను అడ్డుపెట్టుకొని కొందరు వందల కోట్లు సంపాదిస్తున్నారని తెలిపారు. వక్ఫ్ ఉన్నది పేదల ముస్లింల కోసం.. దొంగల కోసం కాదు అని.. వక్ఫ్ బిల్లు ముస్లింలకు మేలు చేసేదే తప్ప కీడు చేసేది కాదు అన్నారు. వక్ఫ్ లో ముస్లిమేతరులకు చోటు లేదని, వక్ఫ్ ఆస్తుల సక్రమ వినియోగానికి ఈ బిల్లు తోడ్పడుతుందన్నారు. ఈ బిల్లు వక్ఫ్ లో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తుందని హెూంమంత్రి అమిత్ షా తెలిపారు.

# రిజర్వేషన్లకు 42% పర్మిషన్ ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి...

జరుపుకో వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంద న్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. తెలంగా ణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశం లో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నా రు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు.

**అయినను హస్తిన పోయి రావలె**

'మేము మా రాష్ట్రంలో పెంచుకుం టాం అన్నాం. మీ (మోదీ) రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడింది. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు 'అయినను హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పు డూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొళి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

# నేటి వరకు చెట్లు నరకడం ఆపండి

మొదటి పేజీ తరువాయి...

అప్పటి వరకు ఆ భూములలో చెట్లు నరకడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరింది.. కంచ గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వట ఫౌండేషన్, హెచ్సీయూ విద్యార్థులు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ఉన్నత న్యాయస్థానంలో వాదనలు కొనసాగాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్సీయూ) తరఫున ఎల్. రవిశంకర్ వాదనలు వినిపించారు. "గత ఏడాది జూన్లో రాష్ట్ర ప్రభుత్వం జీవో 54 తీసుకొచ్చింది. ఈ జీవో ప్రకారం 400 ఎకరాల ప్రభుత్వ భూమిని టీజీఐఐసీకి ఇస్తున్నట్టు పేర్కొన్నారు. ఒకవేళ అది ప్రభుత్వ భూమి అయినా సుప్రీంకోర్టు తీర్పులకు లోబడే ప్రభుత్వాలు పని చేయాల్సి ఉంటుంది. కంచ గచ్చిబౌలి భూముల వద్ద భారీ వాహనాలను ఉపయోగించి చెట్లను కొట్టేసి, భూమిని చదును చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అటవీ ప్రాంతాన్ని కొట్టివేయాలంటే నిపుణుల కమిటీని వేయాలి. వన్య ప్రాణులు ఉన్న చోట భూములు చదును చేయాలంటే నిపుణుల కమిటీ పర్యటించాలి. నెల రోజుల పాటు అధ్యయనం చేయాలి. అక్కడ మూడు లేక్లు ఉన్నాయి. రాక్స్ ఉన్నాయి. ఎన్నో రకాల అరుదైన జంతువులున్నాయి. వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉంది. అయితే, ఇక్కడ సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. కొన్ని రోజులుగా ఈ భూముల దగ్గర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి" అని కోర్టుకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్ రెడ్డి తన వాదనలు వినిపిస్తూ, 2004లో ఈ భూమిని ఐఎంజీ అకాడమీకి అప్పగించారు. ఒప్పందం ప్రకారం ఐఎంజీ ఈ భూములను వినియోగించలేదు. దీంతో అప్పటి ప్రభుత్వం కేటాయింపును రద్దు చేసింది. ఆ భూముల్లో అటవీ భూమి అని ఎక్కడా లేదు. దీనికి ఆనుకొని ఉన్న హెచ్సీయూ భూముల్లో భారీ భవనాలు నిర్మించారు. నాలుగు హెలీప్యాడ్లున్నాయి. హైదరాబాద్లోని చాలా ప్రాంతాల్లో పాములు, నెమళ్లు, చెట్లు ఉన్నాయి. పిటిషనర్ల వాదనల ప్రకారం ఆయా ప్రాంతాలను కూడా అటవీ భూములుగా ప్రకటించాల్సి ఉంటుంది. ఈ లెక్కన హైదరాబాద్ మహానగరంలో ఎక్కడా నిర్మాణాలు చేపట్టకూడదు" అని ఏజీ వాదనలు వినిపించారు. ఇప్పటివరకు ఈ భూమి అటవీ భూమి అని ఒక్క వాదన కూడా లేదు. కంత గచ్చిబౌలి భూములు.. ఆటవీ భూములని ప్రభుత్వం సైతం ఎక్కడా నోటిపై చేయలేదన్నారు. ఇది పూర్తిగా పరిశ్రమలు, ఇతర అవసరాలకు కేటాయించిన స్థలం మాత్రమేనని.. అటవీ భూమి కానే కాదన్నారు. నిజాం కాలం నుంచి ఈ భూమి ఇది బీడు భూమిగానే ఉందని కోర్టుకు తెలిపారు. అయితే, ఈ 400 ఎకరాలు పరిశ్రమల భూమి అని రికార్డుల్లో ఎక్కడైనా ఉందా? అని హైకోర్టు ఏజీని ప్రశ్నించింది. సర్వే నెంబర్ 25 లో ఉన్న ఈ భూములను పలు అవసరాలకు కేటాయిస్తూ వచ్చారని న్యాయస్థానానికి తెలిపారు.

# 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే..

మొదటి పేజీ తరువాయి...అట్లాంటప్పుడు రాష్ట్రంలో అమలు చేసుకునే అధికారం ఉంది కదా? బీజేపీపై నెపం ఎందుకు నెడుతున్నారు? ఇది ముమ్మాటికీ పలాయనవాదమేనాన్నారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ ముమ్మాటికీ వ్యతిరేకం. తెలంగాణలో 56 శాతానికిపైగా ఉన్న బీసీ జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే 46 శాతానికి తగ్గించింది. దీంతోపాటు 80 శాతానికిపైగా ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి బీసీల పొట్ట కొడుతున్నారు. ఇప్పటికే కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం బీసీలకు 27 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ రూపొందించిన 42 శాతం రిజర్వేషన్ల బిల్లులో 10 శాతం మంది ముస్లింలే ఉన్నారు. అంటే ఈ బిల్లువల్ల ముస్లింలు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల లబ్ది పొందితే, బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమే. ఈ లెక్కన బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసినట్లా? అన్యాయం చేసినట్లా? మనీ ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరును చూస్తుంటే ముస్లింల కోసమే బీసీ రిజర్వేషన్లు తెచ్చినట్లు స్పష్టమవుతోంది. మరి బీసీలకు ఇంతటి ఘోరమైన అన్యాయం జరుగుతుంటే బీసీ సంఘాల నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు? పైగా కాంగ్రెస్ ను సంకనేసుకుని ఢిల్లీకిపోయి ధర్నాల పేరుతో డ్రామాలాడటం ఎంతవరకు కరెక్ట్? కాంగ్రెస్ తీరును, బీసీ సంఘాల తీరును బలహీనవర్గాల ప్రజలతోపాటు తెలంగాణ సమాజమంతా గమనిస్తోంది. సమయం వచ్చినప్పుడు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకుని ఇకనైనా బీసీ రిజర్వేషన్ల అమలుపై చిత్తశుద్ధితో క్రుషి చేయాలని కోరుతున్నానన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడానికే వడ్డీ లేని రుణాల మంజూరు

మొదటి పేజీ తరువాయి...

గత 30 సంవత్సరాల క్రితం పది రూపాయల పొదుపుతో ఏర్పడిన స్వయం సహాయక బృందాలు నేడు క్రమ శిక్షణతో మెలుగుతూ కోట్లాది రూపాయలను పొదుపు చేసుకొని అవసరాల కోసం వాడుకుంటు, పది మందికి ఉపాధి కల్పన కోసం తీసుకున్న రుణాలకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని వివరించారు. ఆర్థిక స్వాలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని, వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మహిళల పేరుపైనే అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంట్లో నీ ప్రతి మహిళ చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబానికి ఎంతగానో దోహద పడతాయని, గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారడంతో రామప్ప, లక్నవరం, భోగత జలపాతం, సమ్మక్క సారలమ్మ జాతర, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లాంటి ప్రాంతాలలో మహిళలు పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించిందని దీంతో మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలంతా ఒకే జాతి అని, 15 సంవత్సరాలు నిండిన యువతులను సంఘాలలో చేర్పించిన పక్షంలో వారు సైతం ఆర్థికంగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ మహిళ సైతం కన్నీరు పెట్టకుండా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడిలా మహిళలకు చేయూత అందిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని కోరారు. అనంతరం మంత్రి సీతక్క మహిళ సంఘాలకు చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు పి డి, ఎంపిడిఓ, డి పి ఎం, మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోర్టుల విధి

మొదటి పేజీ తరువాయి...

ఒకసారి ఆయన నిర్ణయం తీసుకున్నా కేజ్యుడిషియల్ సమీక్షకు అవకాశముంటుందని తెలిపారు. స్పీకర్ కాలపరిమితితో నిర్ణయం తీ సుకోవాలని కోర్టు చెప్పడం భావ్యం కాదన్నారు. ఒకవేళ సూచనలు చేస్తే స్వీకరించాలా? లేదా? అనేది స్పీకర్ నిర్ణయమేనని తెలిపారు. ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయలేదని రోహిత్గీ స్పష్టం చేశారు. పలు కేసుల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను కోర్టుకు వివరించారు. ఇదే అంశంపై రోహితీ జోక్యం చేసుకుంటూ.. తాము మొదటి నుంచి స్పీకర్ ఎంత కాలంలో నిర్ణయం తీసుకోగలరో చెప్పాల ని కోరుతున్నామన్నారు. స్పీకర్ నాలుగేండ్లు ఏమీ చేయకపోతే, కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. స్పీకర్ కాలప రిమితితో నిర్ణయం తీసుకోవాలని కోర్టు చెప్పడం భావ్యం కాదని రోహిత్గీ వివరించారు. ఒకవేళ సూచనలు చేస్తే.. అది స్వీకరించాలా లేదా అనేది ఉండగల కూడా స్పీకర్ నిర్ణయమేనని అన్నారు. ఎమ్మెల్యేల పై చర్యలు తీసుకోవాలని స్పీకర్ కి పిర్యాదు చేసిన వారం లోనే కోర్టులో పిటిషన్ వేశారని రోహితీ చెప్పారు. ఒకదాని తర్వాత ఒకటి రిట్ పిటిషన్లు వేస్తూ పచ్చారని తెలిపారు. స్పీకర్కుకనీసం ఆలో చించుకునే అవకాశం కూడా ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ హైకోర్టులో సింగిల్ జడ్జి బెంచ్ నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయాలని చెప్పిందని రోహితీ చెప్పారు. ఆ ఆదేశాలను డివిజన్ బెంచ్ కొట్టేసిం దాని తెలిపారు. దీనిని రాణా కేసుతో ఈ కేసును ముడి పెడుతున్నారని, అది ఏమాత్రం సమంజసం కాదని, అది పూర్తిగా భిన్నమైన కేసని రోహిత్గీ వివరించారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది సుందరం తన వాదనలు వినిపించారు. కేసు సుప్రీంకోర్టులో విచారణ జరు గుతున్న సమయంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ... ఉప ఎన్నికలు రావని అన్నారని చెప్పారు. దీనిపై ముకుల్ రోహితీ స్పం దిస్తూ.. స్పీకర్ నిర్ణయానికి, సీఎం వ్యాఖ్యలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఇరు పక్షాల వాదనలు నమోదు చేసుకున్న సర్వోన్నత న్యాయ స్థానం విచారణను నేటికి వాయిదా వేసింది.


# హెచ్‌సీఏ వర్సెస్ ఎస్ఆర్‌హెచ్




హైదరాబాద్ : హెచ్ సీఏ వర్సెస్ ఎస్ ఆర్ హెచ్. ఇది క్రికెట్ అభిమానులకు కాస్త కష్టంగా ఉండొచ్చు కానీ.. రియాల్టీలో మాత్రం ఇదే జరుగోతంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ? సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య ఫ్రీపాస్ విషయంలో పెద్ద ఎత్తున వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. అసలు వివాదమేంటో చూస్తే.. హెచ్ సీఏ అధికారులు ఉచిత టికెట్ల కోసం బెదిరింపులు, ఒత్తిడి చేస్తున్నారని, గత రెండేళ్లుగా ఈ సమస్యలు కొనసాగుతున్నాయని ఎస్ ఆర్ హెచ్ ఆరోపిస్తోంది. మార్చిన 27న కూడా గొడవ జరిగినట్లు తెలుస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా హెచ్ సీఏ ఫ్రీపాస్‌ల విషయంలో గొడవ చేసిందని.. మ్యాచ్‌కు ముందు ఒక కార్పొరేట్ బాక్స్‌ను హెచ్ సీఏతాళం వేసిందని, అదనపు టికెట్లు ఇవ్వకపోతే తెరవమని బెదిరించిందని ఎస్ ఆర్ హెచ్ ఆరోపిస్తోంది. ఇలాంటి గొడవలు కంటిన్యూ అయితే.. తమ హోమ్‌గ్రౌండ్‌ను వేరే వేదికకు తరలిస్తామని ఎస్ ఆర్ హెచ్ వార్నింగ్ ఇస్తోంది. ఈమేరకు హెచ్ సీఏ కు మెయిల్ కూడా పంపినట్లు సమాచారం. అలాగే తెలంగాణ ప్రభుత్వానికి, బీసీసీఐకు కూడా ఫిర్యాదు చేస్తామని ఆమెయిల్‌లో ఎస్‌ఆర్‌హెచ్ హెచ్చరించినట్లు వార్తలొచ్చాయి. కానీ హెచ్ సీఏ వెర్షన్ మరోలా ఉంది. అసలు ఫ్రీపాస్‌ల విషయంలో తామెవరినీ బెదిరించలేదని.. ఎస్ ఆర్ హెచ్ నుంచి ఎలాంటి అధికారిక ఈ–మెయిల్ రాలేదని, సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదంటోంది. అసలు ఈ–మెయిల్ నిజంగా లీక్ అయిందా? లేక ఎస్ ఆర్ హెచ్ దీన్ని బహిర్గతం చేసి హెచ్ సీఏ పై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేసిందా? అన్న ప్రశ్నలూ తలెత్తుతున్నాయి. అయితే ఇవన్నీ ఫేక్ మెయిల్స్ అన్నది హెచ్ సీఏ వాదన. మామూలుగా హెచ్ సీఏ తో ఒప్పందం ప్రకారం స్టేడియం సామర్థ్యంలో 10%.. అంటే సుమారు 3,900 టికెట్లు ఉచితంగా ఇస్తున్నారు. ఇందులో ఈ12ం కార్పొరేట్ బాక్స్‌లో 50 సీట్లు ఉన్నాయి. కానీ ఈ సీజన్‌లో ఆ బాక్స్ సామర్థ్యం 30 సీట్లేనని, అదనంగా 20 సీట్లు మరో బాక్స్‌లో ఇవ్వాలని కోరింది. ఎస్ ఆర్ హెచ్ ఈ అదనపు డిమాండ్‌ను నిరాకరించడంతో, హెచ్ సీఏ మార్చి 27న లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్ రోజున ఈ3 బాక్స్‌ను తాళం వేసిందని, అదనపు టికెట్లు ఇవ్వకపోతే తెరవమని బెదిరించిందని ఎస్ ఆర్ హెచ్ ఆరోపిస్తోంది. గత రెండేళ్లుగా ఇలాంటి సమస్యలు కొనసాగుతున్నాయని, ఇక సహించలేమని ఎస్ ఆర్ హెచ్. హెచ్ సీఏ ట్రెజరీకి మెయిల్ చేసిందన్నవార్తలు వచ్చాయి. నిజంగా ఎస్ ఆర్ హెచ్ ఆరోపణల్లో వాస్తముండి.. హెచ్ సీఏ టార్చర్ పెడుతుంటే.. ఎస్ ఆర్ హెచ్ హోమ్‌గ్రౌండ్‌ను వీడే అవకాశం ఉంది. ఇదే జరిగితే.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు పెద్ద దెబ్బ. ఇది కేవలం క్రికెట్ సమస్యగానే కాదు.. హైదరాబాద్ ఇమేజ్‌పైనా ప్రభావం ఉండే అవకాశం ఉంది. ఎఖఒ జట్టును కోల్పోవడం అంటే అటు ప్రభుత్వానికి.. హెచ్ సీఏ సామర్థ్యానికి పెద్ద తలవొంపే. ఎి హబ్‌గా పేరున్న హైదరాబాద్‌కు ఇది బిగ్ బ్లండర్ మెస్టేక్. ఎస్ ఆర్ హెచ్ ఈ విషయాన్ని బీసీసీఐ తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పింది. బోర్డు జోక్యం చేసుకుంటే, హెచ్ సీఏ పై కఠిన చర్యలు తీసుకోవచ్చు. లేకపోతే ఎస్ ఆర్ హెచ్ కి తాత్కాలికంగా విశాఖపట్నం వంటి వేరే వేదికను కేటాయించవచ్చు. అందుకే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఎస్ ఆర్ హెచ్ కు మద్దతుగాహెచ్ సీఏ కు వార్నింగ్ ఇచ్చారు. ఫ్రీ పాసుల విషయంలో సన్ రైజర్స్‌ను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెచ్ సీఏ పై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ సర్కార్ సీరియస్ కావడంతో.. హెచ్ సీఏ ఓ సుదీర్ఘ వివరణ ఇచ్చింది. హెచ్ సీఏ పై గతంలోనూ అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. విద్యుత్ బిల్లుల విషయంలోనూ వివాదాల్లో చిక్కుకుంది. ఇప్పుడు ఫ్రీపాస్ వివాదం. మరి ఈ వివాదం ఎటు తిరిగి ఎటు పోతుందోనన్న ఆందోళన అటు క్రికెట్ అభిమానుల్లో కనిపిస్తోంది. మరి చూడాలి.. ఇష్యూ చినిగి చాటవకుండా..నాలుగు గోడలమధ్యే పరిష్కారమవుతుందా.. అన్నది.

# జూన్ వరకు భగభగలే..

హైదరాబాద్ : ఎయిర్ ఫ్రయర్.. 'నూనె'తో పనిలేకుండా ఫ్రై చేసి పెట్టే విద్యుత్ పరికరం. ఆరోగ్యం కోసం ఈ మధ్య చాలా మంది దీన్ని వినియోగిస్తున్నారు. ఇది మనం నిర్ణయించిన ఉష్ణోగ్రతలో వేడి గాలిని ఉత్పత్తి చేస్తుంది. ఆ గాలితో లోపలి వస్తువులు వేగిపోతాయి. అంటే మరిగే నూనె అవసరం లేకుండానే కూరగాయలైనా.. మాంసాహారమైనా 'ఫ్రై' అయిపోతుందన్నమాట. ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకంటే.. భారతదేశం ఓ 2–3 నెలల పాటు ఎయిర్ ఫ్రయర్ గా మారిపోనుంది. వినడానికి అతిశయోక్తిలా ఉన్నా.. వాతావరణ శాఖ హెచ్చరికలు అచ్చంగా అలాగే ఉన్నాయి. సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో భారత్‌లోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. తెల్లటి మంచు దుప్పటి కప్పుకునే హిమగిరులు సైతం కరిగి పచ్చని పచ్చిక బయటపడుతుంది. ఇది ప్రతి వేసవిలో సర్వ సాధారణమే. కానీ.. ఈ ఏడాది అలా కాదు అంటున్నారు భారత వాతావరణ శాఖ అధికారులు. ఈ వేసవిలో ముఖ్యంగా ఏప్రిల్ – జూన్ మధ్య కాలంలో దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో సాధారణం కంటే గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరిస్తున్నారు. దేశంలోని పశ్చిమ, తూర్పు ప్రాంతాల్లో కొన్ని చోట్ల మాత్రం సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. ఏప్రిల్ ? జూన్ మధ్య కాలంలో హీట్ వేవ్ (వేడి గాలులు) పరిస్థితులు సాధారణం కంటే ఎక్కువ సంఖ్యలో తలెత్తుతాయని అధికారులు అంచనా వేశారు. ఈ పరిస్థితి దేశంలోని ఉత్తర, తూర్పు, మధ్య ప్రాంతాలతో పాటు వాయువ్యంలో మైదాన ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. వేసవిలో వడగాలులు సహజమే. అయితే వడగాలులు తలెత్తే పరిస్థితులు రెట్టింపు అయ్యే అవకాశం ఉందన్నదే ఆందోళన కలిగించే అంశం. హీట్ వేవ్ పరిస్థితుల కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యే రాష్ట్రాల్లో రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కూడా ఉన్నాయి. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాలతో పాటు రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, చత్తీస్‌గఢ్తో పాటు ఉత్తర కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు, తమిళనాడు ఉన్నాయి. ఏప్రిల్ నెలలో పూర్తి దక్షిణాన ఉన్న కొన్ని ప్రాంతాలు, వాయువ్య దిశలో ఉన్న కొన్ని ప్రాంతాలు మినహా దేశమంతటా సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఎఓఆ హెచ్చరిస్తోంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు సైతం సగటు కంటే ఎక్కువగా ఉంటాయని వెల్లడించింది. వేసవిలో ఎయిర్ ఫ్రయర్‌ను తలపించనున్న భారతదేశంలో విద్యుత్ డిమాండ్ కూడా పెరగనుంది. గత ఏడాది



దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయి మార్కు 250 గిగావాట్లను దాటింది. గత ఏడాది మే 30న ఇది సంభవించింది. అంతకు ముందు ఏడాదితో పోల్చితే ఇది 6.3% అధికం. ఈ లెక్కన ఈ ఏడాది ఇంతకు మించిన విద్యుత్ డిమాండ్ ఏర్పడనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలు అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోక తప్పదని వాతావరణ శాఖ హెచ్చరికలను బట్టి అర్థమవుతోంది. ఓవైపు వాతావరణ శాఖ వేడి గాలులు, గరిష్ట ఉష్ణోగ్రతల గురించి హెచ్చరిస్తుంటే.. మరోవైపు సెంట్రల్ వాటర్ కమిషన్ దేశవ్యాప్తంగా జలాశయాల్లో నీటి నిల్వలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. అసలు సిసలు వేసవి మొదలుకాక ముందే దేశంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు నిండుకునే పరిస్థితికి చేరుకున్నాయి. దేశంలోని 150 ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు వాటి మొత్తం సామర్థ్యంలో 45%కు పడిపోయాయి. మునుపటి ఏడాది కంటే చాలా దిగువకు నీటి నిల్వలు కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. రుతు పవనాలు ప్రారంభమై దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిస్తే తప్ప రిజర్వాయర్లలోకి కొత్తగా నీరు వచ్చి చేరే పరిస్థితులు లేవు. హిమాలయ నదుల్లో వేసవిలో మంచు కరగడం ద్వారా నీటి లభ్యత ఏమాత్రం తగ్గకుండా కొనసాగుతుంది. కానీ మధ్య భారతం నుంచి దక్షిణాది వరకు ఉన్న నదులన్నీ వర్షాధారమైనవే. వాటిని ఆధారం చేసుకుని నిర్మించిన జలాశయాల్లో నీటి నిల్వలు పెంచే అవకాశం లేదు. ఒకవేళ దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం ప్రక్రియ పూర్తయి ఉంటే.. ఈ పరిస్థితిని నివారించేందుకు ఆస్కారం ఉండేదని నిపుణులు చెబుతున్నారు. కానీ ఇప్పుడు దక్షిణాది నగరాల్లో నీటి కొరత సమస్య తప్పేలా లేదు.

# ఇంకా ఉంది

## బీజేపీ ఛీఫ్ విషయంలో..ఆచి తూచి అడుగులా...

హైదరాబాద్ : వడపోత కంప్లీట్ అయింది. ప్రకటన రావడమే ఆలస్యం అన్నంత ప్రచారం జరిగింది. కానీ చివరి నిమిషంలో తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక సైలెంట్‌మోడ్‌లోకి వెళ్లిపోయింది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి.. పొలిటికల్ పిక్చర్‌ను తలపిస్తోంది. ఆల్మోస్ట్ స్టేట్ చీఫ్ సెలెక్షన్ కంప్లీట్ అయిందని.. ఏ క్షణమైనా కాషాయ రథసారధి ఎంపికపై ప్రకటన రావొచ్చని అందరు అనుకున్నారు. కానీ చివరి నిమిషంలో ట్విస్ట్ ఇచ్చేలా ఉందట బీజేపీ అధిష్టానం.

తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక విషయంలో ఆరునెలల పాటు సైలెంట్‌గా ఉండటమే బెటర్ ఆప్షన్‌గా భావిస్తుందట హైకమాండ్. తెలంగాణ బీజేపీ పెద్దల మౌనం వెనుక రీజన్ లేకపోలేదు. తెలంగాణ బీజేపీలో పాత నేతలు, కొత్తగా వచ్చిన నేతలు, దూకుడుగా వ్యవహరించే లీడర్స్..ఇలా రకరకాల ఈక్వేషన్స్‌తో గ్రూపులు కట్టుకున్నారు. పార్టీ అధ్యక్ష పదవి ఫలానా క్వాలిటీస్ ఉన్నవారికే ఇవ్వాలని ఓ వర్గం చెబుతుంటే.. క్వాలిటీస్ కాదు సీనియారిటీ ఇంపార్టెంట్ అన్నది మరోవర్గం వాదనట. ఇలా నేతలు ఎవరికి వారే తమ ప్రాధాన్యతల్ని కొత్త అధ్యక్ష పదవి మీద రుద్దే ప్రయత్నం చేయడంతో అసలేం జరుగుతోందో అర్థంకాని డైలమాలో పడిపోయిందట బీజేపీ హైకమాండ్. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకరికి బీజేపీ అధ్యక్షుడి బాధ్యతల్ని అప్పగిస్తే.. మిగతా వర్గాలు అలకబూనడంతో పాటు అసంతృప్తి జ్వాలలు రగిల్చే అవకాశం ఉందని ఢిల్లీ పెద్దలు అనుమానిస్తున్నారట. నిజానికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపై హైకమాండ్ ఆరు నెలలుగా కసరత్తు చేస్తోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, రామచందర్ రావు లాంటి నేతల పేర్లను పరిశీలించారు. ఎవరికి పార్టీ పగ్గాలు అప్పగిస్తే బీజేపీకి మైలేజ్ వస్తుందోనని బీజేపీ హైకమాండ్ అభిప్రాయసేకరణ కూడా చేసింది. ఈ క్రమంలో పార్టీలో ఎక్కడా ఏకాభిప్రాయం లేదనే విషయం అధిష్టానికి స్పష్టంగా అర్థమైంది. కొత్తగా వచ్చినవారికి చీఫ్ బాధ్యతలు ఇవ్వకూడదని పాత వర్గం ఇప్పటికే అల్టిమేటం జారిచేసిందని సమాచారం. మరోవైపు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నావారు సైతం హైకమాండ్ ముందు రకరకాల కండీషన్స్ పెట్టారని తెలుస్తోంది. గతంలో బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ పేరును ముందుగా పరిశీలించారట కమలం పెద్దలు. ఐతే తనకు తెలంగాణ పగ్గాలు అప్పగిస్తే కేంద్ర మంత్రిపదవిని తొలగించవద్దని బండి సంజయ్ కండీషన్ పెట్టారని కమలం ఆఫీస్‌లో టాక్ వినిపిస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకరికి రెండు పదవులు ఇస్తే ఎలా అనే ఆలోచనలో పడిందట బీజేపీ హైకమాండ్.

ఇక మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేరును సైతం పరిశీలించారు అధిష్టానం పెద్దలు. ఐతే తనను 2028 చివర్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల వరకు అధ్యక్షుడిగా కొనసాగించాలని ముందే చెప్పేశారట ఈటల. అందుకే ఈటల విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది.

ఇదే సమయంలో మరికొందరి పేర్లను తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పరిశీలించినా మెజార్టీవర్గాల నుంచి ఏకాభిప్రాయం రాకపోవడంతో వెనక్కి తగ్గిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇలా తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక హైకమాండ్‌కు కత్తిమీద సాములా మారిందట. కాస్త టైమ్ తీసుకొని రథసారధిని ఎంపిక చేయడమే బెటర్ ఆప్షన్ అనుకుంటుందట బీజేపీ అధిష్టానం. మరికొన్నాళ్లు అధ్యక్షుడి ఎంపికను వాయిదా వేసి, ప్రస్తుతం బీజేపీ చీఫ్‌గా ఉన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డినే కొనసాగిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తున్నారట బీజేపీ పెద్దలు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జీహెచ్‌ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. గ్రేటర్ ఎన్నికలకు ముందు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని నియమించాలనే డెసిషన్‌కు వచ్చినట్లు సమాచారం. ఐతే అప్పటిలోగా తెలంగాణ బీజేపీలో ఉన్న గ్రూపులు, వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావాలనేది బీజేపీ పెద్దల ఆలోచనగా తెలుస్తోంది.

# జనసేన పార్టీ ఆవిర్భావ విజయోత్సవ ఆటో యాత్ర

- జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు మారాసు గంగాధర్



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఏప్రియల్ 02 అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,ఎటపాక మండలం వెల్లిపాక గ్రామంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు మందా. సుబ్రమణ్యం ఆధ్వర్యంలో మార్చి 14 జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పిఠాపురంలో జరుపుకున్న సందర్భంగా ఈ యొక్క సభ విజయవంతమైన సందర్భంగా యాత్రను ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ యాత్ర ను నెల్లిపాక నుంచి చింతూరు మీదుగా మారేడుమిల్లు,రంపచోడవరం గోకవరం, జగంపేట పెద్దాపురం, మీదుగా పిఠాపురం చేరుకోవడం జరుగుతుందనీ, ఈ యాత్ర రెండు రోజులుజరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈ ఆటో యాత్రలో పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చి ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామాలలో ప్రజలందరికి, తెలిసే విధంగా ఉటుందన్నారు. అలానే జనసేన నాయకులు అందరూ జనసేన పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా మారసు. గంగాధర్ ఎటపాక ఉపాధ్యక్షులు మందా సుబ్రహ్మణ్యం గురించి మాట్లాడుతూ ఒక మంచి కమిట్మెంట్ ఉన్నటువంటి కార్యకర్త అని జనసేన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వ్యక్తనీ కొనియాడారు. ఇలాంటి ఉత్సాహం గా ఉంటే రాబోయే రోజులలో ఇలాంటి యాత్రలు మరెన్నో చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోడేటి. నాగరాజు,జన సైనికులు,కార్యకర్తలు వీర మహిళలు వీర మహిళలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 13న మున్నూరుకాపు రణభేరి



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) మున్నూరు కాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన ఆధ్వర్యంలో ఏప్రిల్ 13వ తేదీన ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో జరుగు మున్నూరుకాపు రణభేరి విజయవంతం చేయాలని మున్నూరు కాపు రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

బుధవారం మున్నూరు కాపు రణభేరి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ పటేల్, మేడ్చల్ జిల్లా యూత్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు బుర్గ లక్ష్మీనారాయణతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమాన్ని మున్నూరు కాపు కుల సభ్యులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు.

విద్యా వైద్యం రాజకీయ రంగంలో మున్నూరు కాపులు రాణించాలంటే రణభేరిని విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్లు బత్తుల రాములు, పుప్పాల ప్రభాకర్, ముకుంద రావు, తాటి రవి కుమార్, కృష్ణంగారి ప్రకాష్, అమరం శ్యాం కుమార్, రామిని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్తిలో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 02:

ఏర్గట్ల మండలంలోని తొర్తి గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి, కొవ్వత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ పాపన్న గౌడ్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాని, ఆయన పోరాట స్ఫూర్తిని కొనియాడారు. కార్యక్రమంలో తుపాకుల నారాగౌడ్, గరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, కుంద సాయన్న (సైకిల్) పెద్ద సాయన్న, బొర్రన్న, వంశీ, రాజు, సాగర్, నాగభూషణం, గంగాధర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గోపిశెట్టి సుస్మితాను సన్మానించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి..



తల్లాడ ఏప్రిల్ 2 (ప్రజా కలం న్యూస్ ):

కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె గోపిశెట్టి సుస్మిత గ్రూప్1 ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా బుధవారం సుస్మితాను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం అభినందనీయమని, ఉద్యోగం ద్వారా పేద ప్రజలకు సేవలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, దీవెల కృష్ణయ్య, రాయల రాము, మూకర ప్రసాద్, అడపా అనిల్ చౌదరి, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ పాషా, గోపి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం సాధించిన సందర్భంగా మొక్కను నాటించిన మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి..



తల్లాడ ఏప్రిల్ 2 ( ప్రజా కలం న్యూస్ ):తల్లాడకు చెందిన గోపిశెట్టి సుస్మితకు గ్రూపు 1 ఉద్యోగం రావడం పట్ల తల్లాడ మండలంలోని రామానుజవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి మొక్కను నాటించారు. బుధవారం తల్లాడలో ఆమె స్వగృహంలో శాలువాలతో సన్మానించి, ఆమె చేతుల మీదగా మొక్కలు నాటారు. అనంతరం ఆమెకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పరంజ్యోతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరావు కె.వి, ఎర్రి నరసింహారావు, పాస్టర్ అజయ్ బాబు తదితరులు ఉన్నారు.

SOUTH CENTRAL RAILWAY
Follow us on @SCRailwayindia
Details of the Tender Notices of S.C.Railway can be seen on our website: www.scr.indianrailways.gov.in

TENDER NOTICE No.
19 TO 21_DRM_W_HYB_25
dt. 28/03/2025
PUB/0324

On behalf of the President of India, Divisional Railway Manager/Works, Hyderabad Division, South Central Railway, Secunderabad invites Open Tenders for the following works through e-procurement up to 15.00 hours of 22/04/2025.

**Tender No.:** 19_DRM_W_HYB_25 **Name of the work:-** SC-MBNR Section (DEN/Lines/HYB): Provision of safety fencing / boundary wall along the track for speed 130 KMPH and above using NHAI anti-crash Barrier / W Beam for 85 Km length. **Approx Value:** ₹ 28,67,58,647 **EMD:** ₹15,83,800

**Tender No.:** 20_DRM_W_HYB_25 **Name of the work:-** Proposed construction of SSE/P.Way/office with store & Compound wall,SSE/ Works, SSE/Tele & SSE/Electrical as a part of Construction of new BG line between MOB- Kothapalli stations. Work-B: Hyderabad Division: Provision of NEw Ty-IV Quarter for Newely Created Post SSE/P.Way at WDR. **Approx Value:** ₹ 3,67,08,736 **EMD:** ₹3,33,600

**Tender No.:** 21_DRM_W_HYB_25 **Name of the work:-** Annual maintenance of existing lawns/ garden in officers bungalows No. 102 to 152, 99/1, 302, 92, 22, 1003, 410, 411, 1001, 1002, 531, 1018 to 1020, 413, 1014, 309, 1009 and 91 etc., & open areas along the road side area at SLGD, B.No.606/1, at Lancer colony, B.No.607 to 614 at GOC area, B.No.615 to 622, 625/2 & 626/1 at Rail Nilayam Colony for a period of 02 years. **Approx Value:** ₹ 1,47,74,577 **EMD:** ₹223900

For further details visit the website **www.ireps.gov.in**

**Sr. DEN/Co-ord/Hyderabad**

TENDER NO.
Y/SG/36/ 2024-25/21
DATED 28.03.2025
PUB/0325

ON BEHALF OF THE PRESIDENT OF INDIA, SR.DIVISION SIGNAL & TELECOM ENGINEER, HYDERABAD DIVISION, SOUTH CENTRAL RAILWAY, SECUNDERABAD INVITES OPEN TENDERS FOR THE FOLLOWING WORKS THROUGH E-PROCUREMENT UP TO 11.30 HOURS OF 28.04.2025.

**Tender No.:** Y/SG/36/ 2024-25/21 Dated 28.03.2025 **Name of the work:** Hyderabad Division: (1) SC-MUE Section: Proposed construction of Road over Bridge No 636A (ROB) at Km No. 555/03-04 in Lieu of LC Gate No. 228T for Two lane Traffic on Chegunta-Medak Road at Km No. 0/04-06 between WDR-ME Stations, (2) SC-MUE Section - Elimination of Manned LC Gate No. 189A at Km No. 448/800-850 by providing RUB between NVT-JKM Stations, (3) SC-MUE Section: Elimination of Manned LC Gate No. 189 at Km No. 446/750-800 by providing RUB between NVT-JKM Stations, (4) SC-MUE Section:- Elimination of Manned LC Gate No. 187 at Km No. 444/250-300 by providing RUB between BSX-NVT Stations, (5) SC-MUE Section: JKM-BDHN Section: Elimination of Manned LC Gate No. 4/JB at Km No. 5/550-550 by providing RUB between JKM-BDHN Stations & (6) Provision of Class 'A' protection arrangement in lightning prone 12 vulnerable stations - Signal and Telecom arrangements. **Approx value:** ₹ 16833587.70 **EMD:** ₹ 234200

A0408 **Sr. Division Signal & Telecom Engineer, Hyderabad**

For further tender conditions / details and for downloading the tender documents, please visit website at www.ireps.gov.in http://www.scr.indianrailways.gov.in

# సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి



నిజామాబాద్, ఏప్రిల్ 02:
(ప్రజా కలం ప్రతినిధి)

జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నగరంలోని శివాజీనగర్ లో గల 21వ నెంబర్ రేషన్ షాపును కలెక్టర్ బుధవారం సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిష్టర్ ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తన వెంట ఉన్న అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.

ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదని అన్నారు. జిల్లాలో రేషన్ కార్డులు కలిగిన 4,02,154 కుటుంబాలలోని 13,10,012 మంది సభ్యులకు ప్రతీ నెల 8248.076 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, బుధవారం మధ్యాహ్నం నాటికి 3183.095 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ పూర్తయ్యిందని, మొత్తం కోటాలో 38 శాతం పంపిణీ జరిగిందని కలెక్టర్ వివరించారు. కాగా, జాప్యానికి తావు లేకుండా సకాలంలో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సహాయ అధికారి రవి రాథోడ్, రేషన్ డీలర్ హిమబిందు, రేషన్ డీలర్ల సంఘం జిల్లా కార్యదర్శి పార్థసారథి, నగర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి విక్కీ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

కూసుమంచి, ఏప్రిల్ 2( ప్రజా కలం న్యూస్ ) ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం లబ్ధిదారులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. బుధవారం కూసుమంచి మండలంలోని లింగారం తండా గ్రామపంచాయతీలో ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పేదలకు సన్న బియ్యం కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేని శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని అన్నారు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 02:

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తి అందరికీ అనుసరణీయమని వక్తలు పేర్కొన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ కనబర్చిన పోరాట తెగువ అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి రాచరిక వ్యవస్థలోని దౌర్జన్యాలను ఎండగడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ వేలాది మందితో సైన్యాన్ని సమీకరించుకుని పన్నులు లేని వ్యవస్థను నెలకొల్పి గొప్ప పరిపాలనను అందించారని కొనియాడారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గీత కార్మికులు ఐకమత్యంగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య, సి.గంగాధర్, గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ గౌడ్, గౌడ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారయ్య గౌడ్, నాయకులు చెరకు లక్ష్మణ్ గౌడ్, రత్నాకర్ గౌడ్, తాళ్లపల్లి రాజా గౌడ్, సేపూరి సుమన్ గౌడ్, నాగరాజు గౌడ్ బండి సాయా గౌడ్ మాజీ కార్పొరేటర్ ఉమా శ్రీనివాస్ గౌడ్, అధిక సంఖ్యలో గీత వృత్తిదారులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు అందించిన భూక్యా సురేష్ నాయక్



పాలేరు ఏప్రిల్ 2( ప్రజా కలం న్యూస్ ) నేలకొండపల్లి మండలం పరిధిలోని బుధవారంకట్టు కాచారం గ్రామం లో గల యు పి ఎస్ స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు 50 మధ్యాహ్న భోజన ప్లేట్లు బహుకరించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువు లో మంచిగా రాణించి భవిష్యత్ లో ఉన్నత స్థాయి చేరుకొని,ఊరికి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల. సీతారాములు,ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పీ చారి,కళ్లెం. శేష్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,గ్రామ సెక్రటరీ,గ్రామ పెద్దలు పుల్లయ్య,సైదులు నాయక్, పీరు, గ్రామస్తులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు


# కంకణాల రాజేశ్వర్ కు ఉగాది పురస్కారం



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 02:

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రం సమీపాన హైదరాబాద్ మార్గంలో గల బోర్గాం(పి) గ్రామానికి చెందిన శ్రీ శృంగేరి శారదాపీఠ అనుబంధము గల శ్రీ లక్ష్మీ గణపతి మహాలయములో మంగళవారం రాత్రి ఆధ్యాత్మిక కవి సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు భీంగల్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి కంకణాల రాజేశ్వర్ కవి సమ్మేళనంలో పాల్గొని "యుగయుగాల ఉగాది" కవితా శీర్షికన తమ కవితను పఠించి సభికులను అలరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ కంకణాల రాజేశ్వర్ కు శాలువా కప్పి ఆత్మీయ జ్ఞాపికను బహూకరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ టి. అరుణ్ కుమార్ శర్మ, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ కాసర్ల నరేష్ రావు, చింతల శ్రీనివాస్ గుప్తా, ప్రముఖ కవులు డాక్టర్ బలాష్ట్ మల్లేష్, కె.వి.రమణాచారి, పాత్రికేయ కవులు బట్టు శ్రీధర్ రాజు, జనగామ చంద్రశేఖర్ శర్మ, తొగర్ల సురేష్, చిలుక అరుంధతి, ఇప్పకాయల సుదర్శన్, రివర్స్ గేర్ నవీన్, పురం సుధాంష్ 50 మంది కవులు, కవయిత్రులు ప్రభృతులు పాల్గొన్నారు.

# పేటలో శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం



మెదక్ జిల్లా, ఏప్రిల్ 2, పెద్ద శంకరం పేట : పెద్ద శంకరంపేట్.. శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా పెద్ద శంకరంపేట లోని రామాలయంలో బుధవారం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో హోమం నిర్వహించారు.. సాయంత్రం పేట పట్టణ పురవీధుల గుండా సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఉంచి పల్లకి సేవ నిర్వహిస్తారు.. ఈ ఉత్సవాలు ఈ రోజు నుండి 8 వ తేదీన స్వామి వారి రథోత్సవం ముగుస్తాయి. స్వామి వారిని ప్రతి రోజు వివిధ రకాల పల్లకిల లో ఉత్సవ విగ్రహంగా భక్తులకు దర్శనమిస్తారు.. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు.. ఆలయ కమిటీ బాధ్యులు, అధిక సంఖ్యలో యువకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు..



## గళం మీద కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, ఏప్రిల్ 3, 2025




## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### - జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజా కలం)

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



## సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాకలం) :

సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం లాంటిదని మెట్ పల్లి ఏఎంసి డైరెక్టర్ నూతల రవీందర్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల ద్వారా పేదలకు అందించే సన్న బియ్యం కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. మెట్ పల్లి మండలం మూడు బొమ్మల మేడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మెట్ పల్లి ఎ.ఎమ్.సి డైరెక్టర్ నూతల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని అన్నారు. గత ప్రభుత్వం దొడ్డు బియ్యం ఇస్తే పేద ప్రజలు అమ్ముకునే వారిని సన్న బియ్యంతో పేద ప్రజల కడుపు నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బందిల కృష్ణమూర్తి, పొడేటి రాజేష్ గౌడ్, బందిల ఆనంద్, బండి వినయ్, పప్పుల రాజం, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో సీఎం.. పౌర సరఫరాల శాఖ మంత్రి చిత్రపటాలని ఏర్పాటు చేయాలి



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాకలం): తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా రేషన్ షాపులలో సన్న బియ్యం కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ జాకీర్ అన్నారు. అయితే ప్రభుత్వ రేషన్ షాపులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రేషన్ షాపులలో చిత్ర పత్రం (ఫోటో) లు లేకపోవడం చాలా భాదకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. కోరుట్ల నియోజకవర్గంలో ప్రతీ రేషన్ షాపులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోటోలు కనిపించే విధంగా పెట్టడానికి తగు చర్యలు తీసుకోగలరని మెట్ పల్లి పట్టణ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా అబ్దుల్ జాకీర్ మెట్పల్లి ఆర్డీవోకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

## సన్న బియ్యం పంపిణీలో బిజెపి వాటాయే ఎక్కువ

### - రామాజీపేట మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్

రాయికల్ ఏప్రిల్ 02 (ప్రజా కలం రిపోర్టర్) కేంద్ర ప్రభుత్వం చొరవతోనే తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల్లో ప్రజలకు సన్న బియ్యం పంపిణీ జరుగుతోందని, సన్న బియ్యం పంపిణీలో బిజెపి ప్రభుత్వ వాటాయే ఎక్కువ అని రాయికల్ మండలం రామాజీపేట మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్ పేర్కొన్నారు. బుధవారం ఈ మేరకు ఆయన పత్రిక ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ దుకాణాల్లో ప్రజలకు పంపిణీ చేస్తున్న ఆరు కిలోల సన్న బియ్యంలో కేంద్ర ప్రభుత్వం 5 కిలోలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం కేవలం కిలో మాత్రమే ఇస్తున్నదని పేర్కొన్నారు. రేషన్ దుకాణాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాలను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రజల సంరక్షణ, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి గుర్తింపు ఇవ్వడం అవసరమని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన సూచించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని గుర్తు చేశారు. అయితే ఆ పథకాలను తామే అమలు చేస్తున్నామని చెప్పుకోవడం కాంగ్రెస్ నేతలకు సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని పథకాల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి కచ్చితంగా నిధులు వస్తాయని గుర్తు చేశారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తించుకోవాలని హితవు పలికారు.



## సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం

### - వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 2 (ప్రజాకలం) : సన్న బియ్యం పంపిణీ పథకం చరిత్రలో నిలిచిపోయే పథకమని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని బుధవారం మెట్ పల్లి పట్టణంలోని 13వ వార్డు రేగుంటలో గల రేషన్ దుకాణంలో వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 3 కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. అంతే కాకుండా ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పీజీ కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని తెలిపారు.

కాగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఎమ్మార్వో ఆర్ శ్రీనివాస్, ఎడ్మాల లక్ష్మారెడ్డి ట్రస్ట్ చైర్మన్ కొమ్ముల సంతోష్ రెడ్డి, పార్టీ మెట్ పల్లి మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా, మెట్ పల్లి ఆర్ఐ ఉమేష్, రేగుంట గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం సరఫరా

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం సరఫరా

### - సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,ఏప్రిల్ 02: (ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని గ్యాస్ గోదాం వద్ద గల సుభాష్ నగర్ లో ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్ల కార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న 413 చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని,దీనికీ అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లాలో 4 లక్షల క్వింటాళ్ల సన్న రకం బియ్యం రేషన్ షాప్ లో వద్ద అందుబాటులో ఉంచామని,పేదలకు అవసరమైన మేర బియ్యం అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో అధిక సంఖ్యలో సన్న రకం ధాన్యం పండటంతో మన జిల్లా అవసరాలు తీరడంతో పాటు ఆసిఫాబాద్ జిల్లాకు కూడా ఎగుమతి చేశామని కలెక్టర్ తెలిపారు.నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఎక్కడ క్వాంటిటీ లో తేడా రాకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులు,రేషన్ డీలర్లను ఆదేశించారు.ప్రజల కూడా ప్రభుత్వ అందిస్తున్న సందర్భంగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన ముఖ్య మంత్రి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని ఉగాది పండుగ నుంచి పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నారని అన్నారు.పెద్దపల్లి నియోజకవర్గంలో 55 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా కార్యక్రమం జరుగుతుందని, అవసరమైన పరిస్థితులు ఉంటే అదనపు షాపులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.గతంలో ప్రజలకు రేషన్ ద్వారా దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా చేశారని,దీని వల్ల చాలా వరకు రీసైక్లింగ్ జరిగిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే సంవత్సరానికి 2 వేల 700 కోట్లు భరిస్తూ పేదల కోసం సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.రైతులకు 2 లక్షల రుణ మాఫీ,సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.పెద్దపల్లి నియోజకవర్గంలో 59 కోట్ల 62 లక్షల రూపాయలను రైతు ఖాతాలలో బోనస్ క్రింద జమ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డియం శ్రీకాంత్,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ బియ్యం పంచాయితీ మోదీ ఫోటోపై రగడ



పెద్దపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పట్టణంలోని సుభాష్ నగర్‌లో జరిగిన ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమంలో గందరగోళం నెలకొంది.కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద రేషన్ కార్డుదారులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుండగా,ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తమ సొంత కార్యక్రమంగా నిర్వహించింది.ముఖ్యమంత్రి,స్థానిక ఎమ్మెల్యే చిత్రపటాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, బియ్యం పంపిణీ చేశారు.అయితే,ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటం లేకపోవడంతో బీజేపీ,బీజేవైఎం నాయకులు ఉప్పు కిరణ్,కావేటీ రాజగోపాల్,పెంజర్ల రాకేష్,గుడ్ల సతీష్,సొల్లూరి మణికంఠ,పిట్ట వినయ్,మదుకర్ ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లారు.రేషన్ దుకాణాల వద్ద ప్రధాని మోడీ ఫోటో పెట్టక పోవడంపట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.పథకం కేంద్ర ప్రభుత్వానిది అయినప్పుడు,మోదీ చిత్రపటం ఎందుకు లేదని ఎమ్మెల్యే విజయ రమణారావును ప్రశ్నించారు.ఎమ్మెల్యే విజయ రమణారావు బదులిస్తూ కేవలం రాష్ట్ర ప్రభుత్వం రూ.2700 కోట్లు అదనంగా ఖర్చు పెట్టి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.సన్నబియ్యానికి కేంద్రానికి సంబంధం లేదని నచ్చజెప్పారు.ప్రధాని మోదీపై తనకు అభిమానం ఉన్నప్పటికీ,తెలంగాణకు కేంద్రం నిధుల విషయంలో వివక్ష చూపుతోందని ఎమ్మెల్యే ఆరోపించారు.రాష్ట్రానికి చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు,ఎంపీలను ఈ విషయంలో ప్రశ్నించాలని బీజేపీ నాయకులకు హితబోధ చేశారు.తెలంగాణకు కేంద్రం ఏం ఇచ్చింది,ఇస్తుందో సమాధానం చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని బీజేపీ నాయకులకు సూచించారు.

## ద్యావతి పోతరాజు సంఘం అధ్యక్షులుగా అంబటి శైలేందర్

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాకలం):మెట్ పల్లి పాత తాలూకా ద్యావతి పోతరాజు సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంబటి శైలేందర్, ఉపాధ్యక్షులుగా జంగా ముఖేష్, కోశాధికారి కంటే మునిందర్ సలహాదారులుగా చంద్రశేఖర్, ముత్యంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పాత తాలూకా పెద్దలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తోడ్పడతామని అన్నారు.



## నాణ్యమైన భోజనాన్ని కస్టమర్లకు అందించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

క్యాంటీన్ కు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈశ్వర ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద వివిధ యూనిట్ల స్థాపనకు సహకారం అందిస్తుందని,ఇందులో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్లో క్యాంటిన్ నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించామని కలెక్టర్ తెలిపారు.కలెక్టరేట్లో క్యాంటీన్ కి వచ్చే ప్రభుత్వ అధికారులు సిబ్బంది,ఇతర కస్టమర్లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు.క్యాంటీన్ నిర్వహణలో రుచికరమైన భోజనం అందించడంతో పాటుక్వాలిటీ మైంటైన్ చేయడం, పరిసరాలలో శుభ్రంగా ఉంచడం చాలా కీలకమని కలెక్టర్ తెలిపారు.మహిళలు వ్యాపార దృక్పథంతో క్యాంటీన్ నడుపుతూ మంచి లాభాల సంపాదించాలని,అదే సమయంలో నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని,ఏ ఓ శ్రీనివాస్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రిని ప్రారంభించిన నాయకులు



మెట్ పల్లి: ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజా కలం) పట్టణంలోని నూతనంగా షణ్ముఖ హాస్పిటల్ అండ్ హెర్ కేర్ సెంటర్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి కరం,ఐఎంఏ పట్టణ అధ్యక్షులు డాక్టర గంగాసాగర్ ప్రారంభించారు. షణ్ముఖ హాస్పిటల్ ప్రోప్రైటర్ కొమిరెడ్డి శేష దంపతులు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొమిరెడ్డి కరమ్ ను ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగసాగర్ ను ముఖ్య అతిథిగా వచ్చిన డాక్టర్లను శాలువతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కొమిరెడ్డి శేషు,డాక్టర్ గడ్డం రమేష్ రెడ్డి, డాక్టర్ పద్మా రెడ్డి, డాక్టర్ నిర్మల్ రెడ్డి, డాక్టర్ సాగర్,మాజీ కౌన్సిలర్ రాజయ్య, ఎర్రోళ్ల హనుమాన్లు,ఆకుల ప్రవీణ్, ఎండి రైస్,సురభి అశోక్, కోరుట్ల రాజు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి



రుద్రంగి, ఏప్రిల్ 02, (ప్రజాకలం ప్రతినిధి)

రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని, సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని దేగావత్ తండా, బడి తండా గ్రామంలోని రేషన్ దుకాణంలో బుధవారం ఆయన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూము జలపతి, నాయకులు ఎర్రం గంగనర్సయ్య, మోహన్, వంశీ, గురుదాస్, గంగాధర్, అమర్సింగ్, రవీందర్, బంకట్ లాల్, రాజు, తిరుపతి, మాజీ సర్పంచ్, దెగవత్ తిరుపతి మరియుమహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8న బ్రాస్ బ్యాండ్ కార్మికుల మహాసభ

### - చలో సుల్తానాబాద్ పోస్టర్ల ఆవిష్కరణ

పెద్దపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి

ఈనెల 8న సుల్తానాబాద్‌లోని సాయి గార్డెన్‌లో నిర్వహించనున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ 2వ మహాసభను విజయవంతం చేయాలని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగులమల్యాల రామయ్య కోరారు.ఈ మేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం చలో సుల్తానాబాద్ పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగులమల్యాల రామయ్య మాట్లాడుతూ కార్మికుల వివిధ డిమాండ్ల సాధన కోసం ఈ మహాసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని బ్రాస్ బ్యాండ్ కార్మికులంతా ఈ మహాసభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజన్న,పట్టణ అధ్యక్షుడు రాజ్ మహమ్మద్,ఎండి సాయిబాబే సేన్,లక్ష్మీనారాయణ, రాచకొండ చందు,సోనాయి శంకర్, సోనాయి ప్రశాంత్ కుమార్,బిడుదల మల్లయ్య,కల్లేపల్లి లింగయ్య,గద్దెల రాజు,ఏదునూరి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యం వద్దు... రాచరికమే ముద్దు

ఒకప్పుడు ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యంగా ఉండిన నేపాల్‌లో ఇప్పుడు రాచరిక వ్యవస్థను పునరుద్ధరించాలన్న డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. రాచరికాన్ని పునరుద్ధరించాలని, తమ రాజు జ్ఞానేంద్ర షా తిరిగి రావాలని కోరుతూ నేపాల్ ప్రజలు కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. రాజధాని ఖత్మాండూ వీధుల్లో వేలాది మంది రోడ్లపైకి వస్తున్నారు. కొన్నేళ్లుగా దేశంలో కొనసాగుతున్న రాజకీయ అస్థిర పరిస్థితులతో విసిగిపోయామని, తమకు మిగిలివున్న ఆప్షన్ 'రాజు తిరిగి రావడమే..' అని ఆందోళనకారులు నినదిస్తున్నారు. నేపాల్‌లో దాదాపు రెండున్నర శతాబ్దాల పాటు కొనసాగిన రాచరిక పాలన 2008లో అంతమై.. ప్రజాస్వామ్య పాలన మొదలైంది. అనంతరం కాలంలో రాజకీయ అస్థిరత కారణంగా అనేక ప్రభుత్వాలు మారాయి. రాజు జ్ఞానేంద్ర దిగిపోయిన తర్వాత ప్రజలు 17 ఏళ్లలో 13 ప్రభుత్వాలను చూశారు. సంస్కరణలను అమలు చేయడానికి లేదా స్పష్టమైన దార్శనికత చూపేందుకు ఏ ప్రభుత్వం కూడా పదవీ కాలం చివరి వరకు కొనసాగలేదు. అవినీతి కుంభకోణాలు ఎక్కువయ్యాయి.రెండు శతాబ్దాలకు పైగా నేపాల్‌ను షా వంశీకులే పాలించారు. అయితే మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారులతో కుదిరిన ఒ ప్పందం ఫలితంగా 2008లో నేపాల్‌ను హిందూ రాజ్యంనుంచి లౌకిక సమాఖ్య గణతంత్ర రాజ్యంగా మారుస్తూ ప్రత్యేకంగా ఎన్నికైన జాతీయ అసెంబ్లీ 239 ఏళ్ల రాజరిక వ్యవస్థను రద్దు చేసింది. 1996నుంచి 2006 మధ్య కాలంలో మావోయిస్టుల తిరుగుబాటు కారణంగా 17 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.రాజ్యాంగ వ్యవస్థ అయితే రద్దయింది కానీ అప్పటినుంచి నేపాల్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. బలహీన సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు కావడం, కొన్ని నెలల్లోనే కూలిపోవడం పరిపాటిగా మారిపోయింది. 2008నుంచి ఇప్పటివరకు 13 ప్రభుత్వాలు మారాయి. అయినా రాజకీయ స్థిరత్వం ఏర్పడలేదు. మరోవైపు నేతల్లో రాజకీయ అవినీతి పెచ్చుమీరింది. దీంతో దేశ ప్రజలలో ఇప్పటి ప్రభుత్వాలపై ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఫిబ్రవరి19న ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా చిట్టచివరి రాజు జ్ఞానేంద్ర షా ప్రజలనుంచి మద్దతు కోరడం ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది.దీని తర్వాత దేశంలో ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. తాజాగా శుక్రవారం జరిగిన హింసలో ఒక జర్నలిస్టు సహా ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఆందోళనకారు లు దుకాణాలను దోచుకోవడంతో పాటు పలు వాహనాలకు నిప్పుపెట్టా రు. ఈ హింసాయుత ఘటనలకు జ్ఞానేంద్ర షానే కారణమని ఆరోపిస్తూ ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని కేపీ ఓలి అత్యవసర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. ఖాట్మండులో చోటు చేసుకుంటున్న హింసాయు త ఘటనల కారణంగా త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు కూడా.నేపాలీ ప్రజలు తిరిగి రాజరిక వ్యవస్థను కోరుకోవడం వెనుక అనేక కారణాలున్నాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. 2001లో నేపాల్ రాజకుటుంబానికి చెందిన రాజు బీరేంద్ర, రాణి ఐశ్వర్య, ఆ కుటుంబానికి చెందిన మరో ఎనిమిది మంది దారుణంగా మూకుమ్మడి హత్యకు గురి కావడం ఆ దేశ చరిత్రలో పెద్ద మలుపు. యువరాజు దీపేంద్ర తాను కోరుకున్న యువతిని వివాహమాడడానికి కుటుంబం వ్యతిరేకత కాణంగా ఆగ్రహంతో అందరినీ చంపేసి తానూ ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో జ్ఞానేంద్ర షా నేపాల్‌కు రాజయ్యారు. అయితే నేరుగా ప్రభుత్వంపై కంట్రో ల్ సాధించడం కోసం 2005లో పార్లమెంటును రద్దు చేసి ఎమర్జెన్సీ విధించడమే ఆయన అధికారచ్యుతికి దారి తీసింది.రాజరిక పాలనను ముగింపు పలకాలంటూ 2006 ఏప్రిల్‌లో ఏడు పార్టీల నేతృత్వంలో 'జన ఆందోళన' పేరుతో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చెలరేగాయి. దీంతో ఒత్తిడికి తలొగ్గిన జ్ఞానేంద్ర పార్లమెంటును పునరుద్ధరించారు. 2008లో పుష్పకుమార్ దహల్ ప్రచండ నేతృత్వంలోని మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారుల ఆధిక్యత ఉన్న కొత్తగా ఎన్నికైన రాజ్యాంగ అసెంబ్లీ రాచరి క వ్యవస్థ రద్దుకు అనుకూలంగా ఓటు వేయడంతో నేపాల్ ఫెడరల్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ఏర్పడింది. రాజరిక వ్యవస్థలో నేపాల్ ప్రజలు వాస్తవా నికి సుఖ సంతోషాలతోనే ఉండేవారని చెప్పాలి.పాలకులు భారత ప్రభుత్వంతో అత్యంత సన్నిహిత సంబంధాలను కలిగి ఉండేవారు. అయితే మా వోయిస్టులు తిరుగుబాటు చేయడం మొదలైనప్పటినుంచీ దేశం పేదరికంలోకి జారుకుంది. అప్పటివరకు పర్యాటకులకు స్వర్గధామంగా ఉండిన నేపాల్ క్రమంగా ఆర్థిక సంక్షోభంలోకి జారుకుంది. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలేవీ నెరవేరకపోవడంతో తిరిగి రాజరిక వ్యవస్థ రావాలన్న డిమాండ్ బలపడుతూ వచ్చింది. అదే ప్రస్తుత అశాంతికి దారితీసింది. జ్ఞానేంద్రకు పెరుగుతున్నమద్దతు తిరిగి రాచరిక వ్యవస్థ ఏర్పాటుకు దారి తీస్తుందా అన్న ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం లేదు.

## అగ్ని వీర్ గా ఎంపికైన రామకృష్ణ కళాశాల విద్యార్థి

మెట్ పల్లి: (కోరుట్ల) ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాకలం): రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో బీకాం పూర్తి చేసుకున్న మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామానికి చెందిన కొడిమ్యాల శ్రీపాల్ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అగ్నివీర్ ఫలితాలలో అగ్నివీరుగా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శ్రీ పాల్ ను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు అభినందించారు.





# గూడు కూలగొట్టి గోసపెట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**- పేదోడిపై అంత అత్యుత్సాహమెందుకు - కోర్టు ఆదేశాలుంటే చర్చలు జరపరా..!**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే,రామగుండం సీపీ విచారణ జరిపించాలి - బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి**



పెద్దపల్లి,ఏప్రిల్ 02: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఉగాది పండగరోజున పేద కుటుంబానికి చెందిన దేవరకొండ సత్యనారాయణ ఇంటిని పోలీసుల పహారాలో కూల్చివేయడాన్ని బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల మాట్లాడుతూ సెలవుదినం నాడు కూల్చివేతలు చేయరాదని స్పష్టమైన నియమం ఉన్నప్పటికీ ఎలా కూల్చారని ప్రశ్నించారు. కూల్చే సమయంలో సంబంధిత మునిసిపల్ శాఖా అధికారులు ఉన్నారా అని నిలదీశారు. పోలీసులు ప్రొటెక్షన్ ఇవ్వాలని కూల్చివేత ఆదేశాల్లో ఎక్కడా పేర్కొనబడలేదని అలాంటి సందర్భంలో 50 మందికి పైగా పోలీసులు కూల్చివేతలో ఎలా పాల్గొన్నారని మండిపడ్డారు. ఇది కుల,మతాలకు సంబందించిన అంశం కాదని, మానవతాకోణంలో సమస్యను పరిష్కరించవలసి ఉండేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇరువర్గాలతో మాట్లాడి,ఒప్పించి ఇంటికూల్చివేతను ఆపవలసిన బాద్యత స్థానిక ప్రజాప్రతినిధులపై ఉంటుందని గుర్తు చేశారు. కోర్టు ఆదేశాలు లేకపోయినా కూల్చివేతకు సహకరించిన పోలీసు అధికారులపై నివేధిక తెప్పించుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రామగుండం పోలీసు కమీషనరుకు సూచించారు. ఇంటిని కూల్చివేయడం జిల్లాలో చోటుచేసుకున్న అతి అమానవీయ ఘటనగా ఆయన పేర్కొన్నారు. జరిగిన ఘటనపై బాద్యత వహిస్తూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సమాదానం చెప్పాలని,అలాగే విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయించాలన్నారు. వయసుమళ్ళిన వృద్ధ దంపతులను రోడ్డున పడవేసిన పాపం ఊరికే పోదని ఆగ్రహించారు. స్వార్థ రాజకీయాలకు సామాన్యుడు బలి అయ్యాడని,దీని వెనక ఉన్న రాజకీయశక్తులను ఎవ్వరినీ వదిలిపెట్టబోమని,బాధితులకు అండగా ఉంటామని వారికి న్యాయం జరిగే వరకు తోడుగా ఉంటామని భరోసా కల్పించారు. గూడు కూలగొట్టి గోసపెట్టిన పోలీసులప చర్యలు తీసుకొని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు కమీషనరు శాఖాపరంగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి,నాయకులు పల్లె సదానందం,పర్శ సమ్మయ్య,వెల్లంపల్లి శ్రీనివాసరావు,శిలివేరు ఓదెలు,బెజ్జంకి దిలిప్ కుమార్,శివంగారి సతీష్,శాతరాజు రమేష్,మహేందర్ యాదవ్,కొమిరిశెట్టి రమేష్, ముస్త్యాల సంతోష్,మోర మనోహర్,మొలుగూరి రాజవీరు,అన్వేష్ యదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో తప్పులను ప్రశ్నిస్తే దాడులు చేయడం సరికాదు

**- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్**

పెద్దపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రజాస్వామ్యంలో తప్పులను ప్రశ్నిస్తే దాడులు చేయడం సరికాదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ అన్నారు.గత నెల 30న అశోక్ పై జరిగిన దాడిని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ తరఫున ఆయన తీవ్రంగా ఖండించారు.బుధవారం అశోక్ నివాసంలో సీపీఎం రాష్ట్ర నాయకులు భూపాల్ అశోక్ ని పరామర్శించారు.అనంతరం మాట్లాడుతూ సమాజంలో ప్రజలకోసం,ప్రజా ఆస్తులను కాపాడడం కోసమే సీపీఎం పార్టీ కార్యకర్తలు నిరంతరం పనిచేస్తారని అన్నారు.అక్రమాలను వెలికితీస్తున్నాడని అశోక్ పై దాడి జరిగినట్టుగా స్పష్టంగా కనబడుతుందన్నారు.ఇట్లాంటి దాడులు జరగకుండా పోలీస్ శాఖ మరియు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.గ్రామాలలో విచ్చలవిడిగా మద్యానికి బానిసై బెల్టు షాపుల నిర్వహణ కారణంగా అనేకమంది ఆవేశాలతో దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాలలో సంబంధిత అధికారులు గానీ పోలీస్ యంత్రాంగం గానీ గ్రామాలను



స్వయంగా సందర్శించి నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి మళ్లీ భవిష్యత్తులో నేరాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని,గ్రామాలలో మద్యం విచ్చలవిడిగా అమ్మేందుకు వీలు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను కోరారు.అశోక్ పైన దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రబెల్లి ముత్యంరావు,సీపీఎం నాయకులు మొదుంపల్లి శ్రావణ్,తాండ్ర అంజి,నవీన్ తదితరులు ఉన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రతిష్టాత్మకం

**- ఉచిత రేషన్ సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ షాకీర్..**

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాకలం):రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని పట్టణంలోని 12వ వార్డు పరిధిలోని పలు రేషన్ షాప్‌లలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ షాకిర్ సిద్దికి ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందిం చబడిందని తెలిపారు.



అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ అధినాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు పెంట ప్రణయ్, గుజ్జేటి చక్రధర్, ఇందిరమ్మ సభ్యురాలు శాంత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభం



భీమారం మార్చి 2 ( ప్రజాకాలం ప్రతినిధి)

భీమారం మండల కేంద్రంలో జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చౌరస్తా వద్ద ప్రయాణికులకు వేసవి కాలంలో చల్లటి మంచి నీళ్లు అందించాలని ఉద్దేశంతో జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భీమరం మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద స్థానిక ఎమ్మార్వో గోలి రవి కిరణ్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఏనుగు రమేష్ రెడ్డి స్థానికులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. రోజురోజుకు ఎండ ప్రభావం ఎక్కువ అవుతున్న దృశ్య ప్రయాణికులు వడదెబ్బకు గురికాకుండా ఉండాలని ఇలాంటి చలివేంద్రాలు పెట్టడానికి ముందుకు వచ్చిన జిర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు అంగడి ఆనంద్ కుమార్ ను అభినందించారు ఎమ్మార్వో రవి కిరణ్, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజిరెడ్డి మరియు డైరెక్టర్ పల్లి భీమయ్య,పాక్స్ చైర్మన్, కానుగంటి శ్రీనివాస్, భీమరం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్ ఎస్సి సెల్ అధ్యక్షులు లాజర్ మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉమ్మడి రవి,మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్,జిల్లా నాయకులు లక్ష్మణ్, ముంజ కిషన్ మాజీ సర్పంచ్ బాలసాని మారుతి, మాజీ సర్పంచ్ వెంకటేశం, మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి దాసరి శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊర్మట్ల నర్సయ్య, మార్గం నర్సారెడ్డి, తెలు నరేష్ అజయ్, చారి,రాజేష్, ధోనిపాలా శంకర్, గంగాధర్,మెట్టు దాస్, సాల్మన్,యూత కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మేన ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా మహాలక్ష్మి రుణాల పంపిణీ



ములుగు జిల్లా ఏప్రిల్ 2 (ప్రజాకలం ప్రతినిధి )

ఇందిరా మహాలక్ష్మి ద్వారా ఋణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి సీతక్క ,భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ములుగు జిల్లా కేంద్రంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ములుగు జిల్లా ఆధ్వర్యంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి ద్వారా ఋణాలు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథులుగా పాల్గొని "ఇందిరా మహిళా శక్తి" పథకాన్ని ప్రారంభించడం జరిగింది అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు ఎన్నో విధాలుగా ఋణాలు, డ్వాక్రా సంఘాలు శ్రీనిధి వంటి ఎన్నో సంస్థల ద్వారా పథకాలను ఇవ్వడం జరిగింది. తద్వారా మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కొరకు ఏర్పాటు చేయడం జరిగింది ప్రతి ఒక్క మహిళ వీటిని వారి కుటుంబాన్ని పోషణకు వినియోగించుకోని ఆర్థికంగా,సామజికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌సియు భూములను అమ్మే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

ములుగు జిల్లా ఏప్రిల్ 2 (ప్రజాకలం ప్రతినిధి) ములుగు జిల్లా కేంద్రము లో ఈ రోజు రిటైర్డ్ ఉద్యోగులు భవనం లో ఎ.ఐ.ఎస్.ఎఫ్.ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సంద్భంగా జిల్లా నాయకులు,కుమ్మరి సాగర్,నారా దిలీప్ మాట్లాడుతూ.. "హెచ్ సి యు కు సంబంధించిన 400 ఎకరాల భూమి విక్రయంపై విద్యార్థులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తుండగా, నిరసనను అణిచివేయడానికి పోలీసులను ప్రయోగించడం తీవ్ర ఆందోళన కలిగించే పరిణామం" అని పేర్కొన్నారు. ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించిన నేతలు, ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేయడం పౌరుల హక్కు అని స్పష్టం చేశారు. హెచ్‌సియు వద్ద జరిగిన విద్యార్థుల నిరసన సందర్భంగా, పోలీసులతో జరిగిన తోపులాటలో కొందరు విద్యార్థులు స్పృహ తప్పి పడిపోయినట్లు మరియు మహిళా విద్యార్థులను జుట్టు పట్టి లాగిన ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "ఇదేనా ప్రజాస్వామ్య పాలన..? అంటూ ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యూనివర్సిటీల భూములను రక్షిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్



ప్రభుత్వం, ఇప్పుడు అధికారంలోకి రాగానే ఆ హామీలను విస్మరించడం దారుణం" అని నేతలు విమర్శించారు.

తక్షణమే 400 ఎకరాల భూమి విక్రయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉధృత ఆందోళనలకు సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరించారు ఈ సమావేశం లో నాయకులు అనుముల రాజ్ కుమార్,నవీన్,చరణ్, కిషోర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక నేరాలపై విద్యార్థులకు అవగాహన

రుద్రంగి, ఏప్రిల్ 02, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో షీ టీం వారి సహకారంతో విద్యార్థిని, విద్యార్థులకు మహిళల పైన జరుగు లైంగిక నేరాలపై అలాగే ఈవిటీజింగ్, ప్రేమ పేరుతో వేధింపులు, సోషల్ మీడియా నందు వేధింపులు, POCSO చట్టం పైన ఎస్ఐ అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో షీ టీం ఏఎస్ఐ ప్రమీల, హెడ్మాస్టర్ సమ్మిరెడ్డి, మరియు పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజాకలం
◆ ఉమ్మడి కరీంనగర్ ◆
గురువారం, ఏప్రిల్ 3, 2025
కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి


# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్



మెట్ పల్లి ప్రతినిధి, (ప్రజాకలం):అర్హులైన ప్రతి ఒక్కరూ రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందించే రుణాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను మున్సిపల్ కమీషనర్ టి మోహన్ స్వీకరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మాట్లాడుతూ మీ సేవలో రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు చేసుకున్న తరువాత మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు పత్రాలను ఇవ్వాలని సూచించారు. ఈ నెల 14 తారీఖు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని దరఖాస్తు చేసుకొనీ వారు వెంటనే మీ సేవలో దరఖాస్తుచేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ వెంకట లక్ష్మి, జూనియర్ అసిస్టెంట్స్ వెంకటేష్, ప్రగతి, ఈ ఈ విష్ణు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఏర్పాటు

## - ఉత్సవాల విజయవంతానికి పిలుపు

జూలపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఉత్సవ కమిటీని నియమించినట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం జూలపల్లి పంచాయతీ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకుంటూ,రాబోయే ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు కొప్పుల మహేష్,రేషన్ సతీష్, మానుమండ్ల శ్రీనివాస్,మానుమండ్ల సంపత్, మల్లెత్తుల కనకయ్య,అమర గాని సాయి గౌడ్, మల్లారపు సంజీవ్,మోదుంపల్లి రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం..

## - సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు.



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 2 (ప్రజా కలం ప్రతినిధి )

కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేదల ప్రభుత్వమేనని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు, ఇబ్రహీంపట్నం మండలంలోని. వర్షకొండ డబ్బా ఇబ్రహీంపట్నం తదితర గ్రామాల్లో ప్రభుత్వం ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించగా జువ్వాడి కృష్ణారావు పాల్గొని పేదలను ఉద్దేశించి మాట్లాడారు. నిరుపేదలకు కూడా సన్న బియ్యాన్ని ఇవ్వాలని ఉద్దేశంతో రేవంత్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఉన్నత వర్గాలకే దక్కకుండా పేదవారిని కూడా దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పొనకంటి వెంకట్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొర్రం రాజు. వైస్ చైర్మన్ ఎలా ల వెంకట్రెడ్డి. మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్. కాంగ్రెస్ నాయకులు. దొంతుల శివకుమార్. మనోజ్. అశోక్. ప్రసాద్. ప్రశాంత్. రాకేష్. శంకర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థి బ్లెస్సికాకీ మెడల్ నగదు బహుమతి..




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 2 (ప్రజా కలం ప్రతినిధి )

మండలం డబ్బా ప్రభుత్వ పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి నేమురి బ్లెస్సికా కు పి. యం శ్రీ పథకం గురించి జిల్లా పరిషత్ హైస్కూల్ ఇబ్రహీంపట్నం వారు నిర్వహించిన ప్రతిభ పోటీలో డబ్బా ప్రభుత్వ పాఠశాల విద్యార్థి నేమురి బ్లెస్సికా 8వ తరగతి ప్రథమ బహుమతి మెడల్ ,నగదు బహుమతి 500 ఐదు వందల రూపాయలు పొందినది ఈ సందర్బంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు తల్లి-తండ్రిలు అభినందనలు తెలియ జేశారు, ఈ కార్యక్రమం లో డబ్బా ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్ , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లింగంపల్లి లక్ష్మి , ఉపాధ్యాయులు మండలోజు అశోక్, అల్లకట్టు సత్యనారాయణ, చిలుముల రాజేష్, బొల్లు శంకర్, వేముల నర్సయ్య, డబ్బా అంగన్వాడీ టీచర్ గంగామణి, విద్యార్థిని తల్లి -తండ్రి నేమురి పద్మ -దేవదాస్ లు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువులు నింపాలని ముదిరాజుల వినతి

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 2 (ప్రజా కలం ప్రతినిధి )

మండలంలోని డబ్బా గ్రామ శివారులో ఉన్న అమ్మకరావు చెరువును వరద కాలువ నుండి పైప్ లైన్ వేసి చెరువులు నింపాలని డబ్బా ముదిరాజ్ మత్స్య కార్మికుల శాఖ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావుకు బుధవారం వినతి పత్రాన్ని అందజేసి కోరారు. దీంతో స్పందించిన కృష్ణారావు సంబంధిత అధికారితో మాట్లాడి వరద కాలువ నుండి అమ్మకరావు చెరువును నింపేలా చొరవ చూపాలని కోరారు. దీంతో డబ్బా ముదిరాజ్ మత్స్య కార్మిక శాఖ సభ్యులు కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. చేపలు పట్టుకొని జీవనం సాగించే మాకు తీవ్రమైన ఎండలు కొట్టడంతో చెరువు ఎండిపోతుందని దాంతో మా జీవనోపాధి కోల్పోతున్నామని కృష్ణ రావు ముందు వాపోయారు. సంబంధిత అధికారులతో మాట్లాడి చెరువు నింపడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక శాఖ చైర్మన్ సల్వాల రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు జాన శంకర్, మాజీ ఉప సర్పంచ్ భూస రాజేశ్వర్, మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, బైండ్ల సంజీవ్, గోపి రాజేందర్, డాక్టర్ శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, దుద్దుల లింగన్న, తేలు రమేష్, బోండ్ల కిట్టన్న, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

## - ప్రతీ వ్యక్తికి 6 కిలోల చొప్పున పంపిణీ - త్వరలో కొత్త రేషన్ కార్డులు అందిస్తాం - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు





జూలపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)


పేదల ఆహారభద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని దారిద్ర్యరేఖకు దిగువనున్న వారికి సన్నబియ్యం పంపిణీ చేయడం చరిత్రాత్మక ఘట్టమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. జూలపల్లి మండలం కాచాపూర్, కుమ్మరికుంట, ఎలిగేడు మండల కేంద్రం తోపాటు దూలికట్ట రేషన్ షాపులల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే ఆర్డీఓ గంగయ్య తో కలిసి ప్రారంభించి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని భవిష్యత్లో ఏ ప్రభుత్వం మార్చే ధైర్యం చేయదన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం సన్నబియ్యం అందిస్తున్న ఘనత రేవంత్రెడ్డి ప్రభుత్వానిదన్నారు. ఇకనుంచి తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రతి నెల ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ప్రకటించారు. గత ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తామని మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 2700 కోట్ల అదనపు భారాన్ని భరించి ప్రజలకు రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం ఇచ్చే నిర్ణయం దేశంలోనే చారిత్రాత్మకమైన కార్యక్రమంగా అభివర్ణించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 55 రేషన్ దుకాణాల ద్వారా డీలర్లు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఇప్పటికే సన్న బియ్యం సరఫరా చేశామని పేర్కొన్నారు. త్వరలో నియోజకవర్గంలో అదనంగా కొత్త రేషన్ షాపులు తీసుకువస్తామని చెప్పారు.

**ఎన్నికల హామీలు ఒక్కొక్కటిగా అన్ని నెరవేరుస్తాం**

ఉచిత బస్ ప్రయాణం,రూ. 500 లకే గ్యాస్ సిలిండర్లు పంపిణీ,200 యూనిట్ల ఉచిత కరెంటు, సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల హామీలు ఒక్కొక్కటిగా అన్ని నెరవేరుస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1234 కోట్లు బోనస్ చెల్లిస్తే, పెద్దపల్లి నియోజకవర్గంలో రూ. 59.62 కోట్లు ఇచ్చామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సగర్వంగా చాటి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల రేషన్ కార్డుల జారీ చేయబోతున్నామని ప్రకటించారు. గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు జారీ చేయలేదని విమర్శించారు. గతంలో రూ. 3400 ఉన్న ఇసుక ధర ప్రస్తుతం రూ. 1400 కే ఇసుక ఇస్తున్నామని దీంతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మంచి చేస్తే అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. మాట తప్పకుండా గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల్లో రైతుల అకౌంట్లో డబ్బులు వేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రేషన్ డీలర్లు, లబ్దిదారులు, మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల చరిత్ర తెలిస్తేనే మార్పు సాధ్యం

- ఓటు విలువ తెలిస్తే పాలకులం మనమే ఉండేవాళ్లం
- ఓట్లు...సీట్ల కోసం ఏనాడు ఆలోచన చేయలేదు
- బీఆర్ఎస్ సర్కార్లో మహనీయుల చరిత్రకు కార్యచరణ
- సర్వాయి పాపన్న ఉద్యమ స్ఫూర్తిని ముందుకు కొనసాగిస్తా
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




పెద్దపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అట్టడుగు వర్గాల కోసం ఆనాడు త్యాగం చేసిన మహనీయుల చరిత్ర తెలుసుకుంటెనే మంథని నియోజకవర్గంలో మార్పు సాధ్యమవుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పోరాటయోధుడు సర్ధార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ ఆనాడు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆవిర్బావం చెందిన బీఆర్ఎస్ పార్టీ పోరాటయోధులైన సర్వాయిపాపన్న,చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యలాంటి మహనీయుల స్ఫూర్తి, ప్రొఫెసర్ జయశంకర్ సర్ ఆలోచనా విధానాలతో తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. సాధించుకున్న తెలంగాణానే కొద్ది మేరకే మహనీయుల చరిత్రను చెప్పగలిగామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పదేండ్లలో ఓ వైపు నీళ్లు నియామకాలు,నిధులు సాధించకుంటూనే మరోవైపు చరిత్రకారులు,ఉద్యమకారులతో పాటు బహుజనుల చరిత్రను వెలికితీశామన్నారు. ఆనాడే గోల్కొండ ఖిల్లాను స్వాధీనం చేసుకున్న పోరాటవీరుడు సర్వాయి పాపన్న అని,అది బీసీ వర్గాల ఆత్మగౌరవానికి సంబంధించిందన్నారు. అయితే మంథని నియోజకవర్గంలో మహనీయుల చరిత్రను దాచిపెట్టారని, అనేక ఏండ్లుగా మహనీయుల చరిత్రను తెలుసుకోకపోవడం మూలంగానే చరిత్రహీనులు రాజ్యమేలుతున్నారని అన్నారు. ఇక్కడ రాజ్యాంగం,మహనీయుల చరిత్ర తెలుసుకోకపోవడమే బానిసత్వానికి ముఖ్య కారణమైందన్నారు. రాజ్యాంగం,ఓటు విలువ తెలిసి ఉంటే మనమే పాలకులుగా ఉండేవాళ్లమని ఆయన గుర్తు చేశారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ మహనీయుల చరిత్రను చాటి చెప్పాలన్నదే తన ముఖ్య ఉద్దేశ్యమని,అయితే తాను ఓట్ల కోసమే మాట్లాడుతున్నట్లు కొంతమంది ఆలోచన చేశారని,కానీ తాను ఓట్లు,సీట్ల కోసం పుట్టలేదనే విషయాన్నిప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ప్రస్తుత పాలకుల వైఫల్యాల మూలంగా కనీస సౌకర్యాలు కూడా అందడం లేదని ఆయన అన్నారు. సర్వాయిపాపన్న దొడ్డి కొమురయ్య,చాకలి ఐలమ్మ, సావిత్రీబాయి పూలే లాంటి మహనీయులు అంటే ఎవరో తెలువాలని,అప్పుడే నియోజకవర్గంలో మార్పు వస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సర్ధార్ సర్వాయి పాపన్న ఉద్యమ స్ఫూర్తిని నియోజకవర్గంలో ముందుకు కొనసాగిస్తానని ఆయన ఈ సందర్బంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాచిడి రాజు గౌడ్,తగరం శంకర్ లాల్,ఏగోలపు శంకర్ గౌడ్,అరేపల్లి కుమార్, కాయిత సమ్మయ్య,కనవేన శ్రీనివాస్,పెగడ శ్రీనివాస్, జంజర్ల శేఖర్,పుప్పాల తిరుపతి,లక్ష్మయ్య,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

# సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తా

## - ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్,ఏప్రిల్ 02:(ప్రజాకలం ప్రతినిధి)అన్ని రంగాల్లో సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ లో రాజీవ్ రహదారి నుండి పూసాల వరకు రూ. 1.50 కోట్లతో నిర్మించ తలపెట్టిన రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ రోడ్డు పై డివైడర్ తో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పట్టణంలో అన్ని ప్రధాన రోడ్లను,కూడలిలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. శివాలయం నుండి శాంతినగర్ వరకు,అంబేద్కర్ చౌరస్తా నుండి శాంతినగర్ వరకు రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. పూర్తి పారదర్శకంగా పనులు చేపడుతున్నట్లు చెప్పారు. పట్టణంలో రోడ్ల వెడల్పుకు సహకరించిన ఆయా ఇంటి యజమానులను ఆయన అభినందించారు. ప్రజల సౌలభ్యం కోసమే రోడ్ల వెడల్పు చేపట్టడం జరిగిందని, పజలందరూ అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశంలో చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్,కాంగ్రెస్ లీడర్లు బిరుదు కృష్ణ,చిలుక సతీష్,అబ్బయ్య గౌడ్,మార్కెట్ డైరెక్టర్లు,మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# ఘనంగా "ఈఎంటీ డే" వేడుకలు



పెద్దపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) జిల్లా కేంద్రంలోని 108 అంబులెన్స్ కార్యాలయంలో 108 అంబులెన్స్ కార్యాలయంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 108 జిల్లా కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి మాట్లాడుతూ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ డే జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే 108 అత్యవసర అంబులెన్స్ లో విధులు నిర్వహిస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బాధ్యత చాలా కీలకమైంది అన్నారు. క్షతగాత్రులకు సకాలంలో ప్రథమ చికిత్స ను అందిస్తూ వారిని దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకెళ్లి ప్రాణాలను కాపాడుతున్న వాళ్లు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ ని అభినందించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ ఉద్యోగులు దాసారపు సంపత్. పడిదం కుమార్,రాజ్ కుమార్ శ్రీనివాస్,పడిదం కుమార్, సుమన్,స్వామి,మహేష్ శ్రీమాన్,రవి,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో సీసీ కెమెరాలు ఏర్పాటు

## - సీసీ కెమెరాల ను ప్రారంభించిన ధర్మపురి సిఐ ఎలపాటి రామ్ నర్సింహారెడ్డి

ఎండపల్లి, ఏప్రిల్ 02 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం లోని కిషన్ రావుపేట శివారులోని నాగవల్లి



శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం లో, ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, కమిటీ సభ్యుల సౌజన్యం తో ఏర్పాటు చేసిన 6 సీసీ కెమెరా లను ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలపాటి రామ్ నరసింహ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా సిఐ రామ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ అన్ని దేవలయాల్లో, మసీదుల లో, చర్చిల లో ప్రార్ధన మందిరాల్లో, గ్రామ కూడలి వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు నివారించడానికి సీసీ కెమెరాలు దోహదపడతాయని తెలిపారు ఈ సందర్భంగా ఆలయం లో కెమెరాలు ఏర్పాటు చేసిన చైర్మన్ నైనాల అజయ్ కమిటీ సభ్యులను సిఐ అభి నందించారు ఈ కార్యక్రమం లో వెల్గటూర్ ఎస్సై ఆర్. ఉమాసాగర్ పోలీస్ కానిస్టేబుల్ అదిల్ పాల్గొన్నాట్లు ఎస్సై ఆర్ ఉమాసాగర్ తెలిపారు.

# జిల్లా విద్యాశాఖాధికారి రాము నాయక్ ను ఘనంగా సన్మానించి మిఠాయి తినిపించిన పండిత పరిషత్తు

రాయికల్ ఏప్రిల్ 02 (ప్రజా కలం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము నాయక్ ను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘ పక్షాన రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి చంద సత్యనారాయణ లు ఘనంగా శాలువా తో సన్మానించి స్వీట్ తినిపించారు. జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి గా బాధ్యతలు స్వీకరించిన నుండి జిల్లా విద్యాశాఖను అన్ని రంగాల్లో ముందుండేందుకు అవిరళ కృషి చేస్తుండడంతో, అలాగే పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించిన సందర్భంగా డి. ఈ. వో ను ఘనంగా సన్మానించి, మిఠాయి తినిపించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉపాధ్యాయ సమితి జిల్లా బాధ్యులు దొంగ జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎంఈఓ కార్యాలయంలో ఖాళీ కుర్చీకి ఫిర్యాదు

## - ఎంఈఓ పై ఫిర్యాదుదారుడి అసహనం



పెద్దపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఫిర్యాదుదారుడు సాయికృష్ణ విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొన్నాడు.కార్యాలయంలో ఎంఈఓ లేకపోవడంతో,తన ఫిర్యాదును ఖాళీ కుర్చీకి సమర్పించాడు.ఈ సంఘటన కార్యాలయ పనివేళల్లో అధికారులు అందుబాటులో లేకపోవడంపై తీవ్ర విమర్శలకు దారితీసింది.సాయికృష్ణ ఆరోపణల ప్రకారం,ఎంఈఓ కార్యాలయంలో అందుబాటులో ఉండటం లేదని,ఫోన్ చేసినా స్పందించడం లేదని తెలిపాడు.విద్యాశాఖ ఉద్యోగులపై ఫిర్యాదు చేసినా,ఎంఈఓ వారిని వెనకేసుకొస్తున్నారని ఆరోపించారు.సమాచార హక్కు చట్టాన్ని కూడా ఆమె ఉల్లంఘిస్తున్నారని,ఫిర్యాదులు చెత్తబుట్టల పాలవుతున్నాయని సాయికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఎంఈఓ నిర్లక్ష్య వైఖరిపై చర్యలు తీసుకోవాలని సాయికృష్ణ డిమాండ్ చేశారు.

# ఎల్ఆర్ఎస్ రిబేటు సదుపాయం గడువు పొడిగింపు


## - రాయికల్ మున్సిపల్ కమిషనర్

రాయికల్ ఏప్రిల్ 02 (ప్రజా కలం రిపోర్టర్)

అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణ, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ 25 శాతం రాయితీ సదుపాయాన్ని పొడిగించిందని రాయికల్ మున్సిపల్ కమిషనర్....... బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 31వ తేదీ నాటితో ఈ గడువు ముగియగా, ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ గడువును ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగించిందని అన్నారు. రాయికల్ మున్సిపల్ పరిధిలోని అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు ఏప్రిల్ 30వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెగ్యులరైజేషన్ చేసుకోలేకపోయిన వారి కోసం మరో అవకాశం కల్పిస్తూ రాయితీ సదుపాయం గడువును ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించిందని అన్నారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి, అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే వెసులుబాటు ఉందని పేర్కొన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని, దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన వారందరు ఈ నెల 30వ తేదీ లోపు క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ప్రభుత్వం పొడిగించిన రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

## - ఒక్కొక్కటిగా ఎన్నికల హామీలను నెరవేర్చుతున్న సీఎం
## - రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాకలం) :ఒక్కొక్కటిగా ఎన్నికల హామీలను ముఖ్యమంత్రి నెరవేర్చుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కృష్ణారావు బుధవారం క్షీరాభిషేకం చేశారు. కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి మండలం చెవుల మద్ది గ్రామంలోసన్న బియ్యం పథకాన్ని గ్రామ మహిళతో కలిసి ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు స్థానిక మాజీ సర్పంచ్ లింగారెడ్డి వివిధ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మిత్రునికి అండగా పూర్వ విద్యార్థులు..



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 2 (ప్రజా కలం ప్రతినిధి )

పోలీస్ స్టేషన్ పరిధి గ్రామమైన బండలింగాపూర్ గ్రామానికి చెందిన ఆడేపు రాకేష్ చనిపోవడంతో స్పందించిన 2023 2024 పూర్వ పదో తరగతి విద్యార్థులు మెట్పల్లి పట్టణంలోని శ్రీనివాస గురుకులంలో అందరూ కలిసి చదువుకున్నారు. తలో ఒక చేయి కలిపి 51,116 జమ చేసి వాళ్ల ఫ్యామిలీకి అండగా ఉండడం కోసం రాకేష్ కూతురు పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. తోటి స్నేహితునికి చేతనందించిన మిత్రులను ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కాస మహేష్, మర్రిపల్లి మురళి, లవంగ రమేష్, ఎండి షబ్బీర్, భానుచందర్ లు పాల్గొన్నారు.

# దళిత వాడల్లో అంగరంగ వైభవంగా సిసి రోడ్ల నిర్మాణం

## - గత పదేళ్ల లో ఎన్నడూ లేని విదంగా దళిత వాడల్లో అభివృద్ధి పనులు
## - కాంగ్రెస్ ప్రభుత్వానికి మంత్రి సీతక్కకు రుణపడి ఉంటాం..
## - జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజలెన్స్ మెంబర్ మురుకుట్ల నరేందర్..



ములుగు జిల్లా మంగపేట మండల ఎస్సి జనాభా ఉన్న ప్రతి గ్రామములో ఎన్నడూ లేని విదంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కొరకు ప్రతి గ్రామములో వీధి వీధికి నూతనంగా కొన్ని కోట్ల రూపాయల తో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం గర్వకారణం అని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సహకారం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి స్థానిక మంత్రి మా ఆడబిడ్డ సీతక్క దళిత వర్గాల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని నరేందర్ అన్నారు గత పదేళ్ల కాలం లో ఎన్నడూ కూడా ఒకేసారి ఇంత అభివృద్ధి జరగలేదని తెలంగాణ ప్రభుత్వం మంత్రి సీతక్క చేస్తున్న ఈ అభివృద్ధి చిరకాలం మా గుండెల్లో నిలిచిపోతుంది అని కొనియాడారు అంతేగాక వివిధ పథకాలు రూపేన గ్రామాల్లో నెలకొల్పున్న అభివృద్ధి పనులు చాలా గొప్పగా ఉన్నాయని సీతక్క ఎన్నికల సంధర్భములొ చెప్పిన ప్రతి మాటకు కట్టుబడి చేస్తున్న ప్రతి పనిని చూసి ప్రజలు ఏంతో సంతోషపడుతున్నారని అన్నారు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నది ఒకప్పటి మాట అని ఎక్కడ చూసిన సీతక్క మాటే చెస్తున్న అభివృద్ధి కనిపిస్తుందని గ్రామాల్లో పండుగ వాతావరాణము నెలకొంది అని హర్షం వ్యక్తం చేశారు...

# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన
## - టోకెన్ పద్ధతిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలింపు- కేటాయించిన రైస్ మిల్లులకే ధాన్యం తరలింపు
## - 24 గంటల్లో ధాన్యం తరలింపునకు వాహనాల ఏర్పాటు - ధాన్యం కొనుగోలుపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష




పెద్దపల్లి,ఏప్రిల్ 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

యాసంగి మార్కెటింగ్ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి ధాన్యం కొనుగోలుపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో హమాలీల సమస్యలు తలెత్తకుండా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. కేటాయించిన రైస్ మిల్లులకే ధాన్యం తరలించాలని, గత ఖరీఫ్ సీజన్ మాదిరిగానే ఈసారి కూడా విజయవంతంగా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు.ధాన్యం రవాణాలో గతంలో తలెత్తిన సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని, కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేయాలని,సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించాలని,గ్రేడ్-ఎ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,320,సాధారణ రకానికి రూ.2,300 మద్దతు ధర ఉంటుందని తెలిపారు.వరి కోతల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించేందుకు షెడ్యూల్ రూపొందించాలని,కొనుగోలు కేంద్రాల్లో ఒత్తిడి లేకుండా చూడాలని, ఈసారి 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అంచనా వేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో తరలించేందుకు తగినన్ని వాహనాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించినందున,కొనుగోలు కేంద్రాలకు అధికంగా వచ్చే అవకాశం ఉందని,అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో సన్న రకం ధాన్యాన్ని ధృవీకరించి, కొనుగోలు కేంద్రాలకు మ్యాపింగ్ చేయాలని సూచించారు.సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి,ఇతర రాష్ట్రాల నుంచి సన్న రకం ధాన్యం రాకుండా చూడాలని,కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని,తాగునీరు,విద్యుత్, లైట్లు తదితర సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.

**ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు**
**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి పంటను కాపాడేందుకు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని,వచ్చిన రైతులకు ముందుగా కాంటా పెట్టాలని సూచించారు.పెద్దపల్లి జిల్లాలో ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని,రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల్లోగా డబ్బులు చెల్లించాలని,ఐకేపీ కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్,జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, డీఆర్డీఓ కాళిందిని,డీసీఓ శ్రీమాల తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తులకు
# ఈనెల 14 వరకు గడువు పెంపు..




గోదావరిఖని, ఏప్రిల్ 02 : (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ధరఖాస్తులు స్వీకరించడానికి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం మెప్మా విభాగంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు ప్రత్యేకాధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఇంచార్జి కమిషనర్ అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవడానికై ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ, ఇ బి సి (ఇ డబ్లు ఎస్) కార్పొరేషన్ ల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 14 వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆన్ లైన్ లో ఓ బి ఎం ఎం ఎస్ వెబ్ సైట్ లో ధరఖాస్తు సమర్పించి హార్డు కాపీలను నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో అందజేయాలని తెలిపారు. ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోలేని వారు నిర్ణీత ప్రోఫార్మా లో ధరఖాస్తు పూరించి ఆధార్, రేషన్ కార్డు/తాజా ఆదాయ ధృవీకరణ పత్రం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం , పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జత చేసి నేరుగా అందించినా నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. రవాణా వాహనాల యూనిట్ల కు ధరఖాస్తు చేసుకునేవారు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ రంగ యూనిట్లకు ధరఖాస్తు చేసుకునే వారు పట్టా పాసు పుస్తకం, వికలాంగులైతే సదరమ్ ధ్రువీకరణ పత్రాలు అదనంగా జత చేయాల్సిఉంటుందని తెలిపారు. ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోవడానికి 21 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులు కాగా వ్యవసాయ యూనిట్లు స్థాపించుకునే వారికి 60 ఏళ్ల వరకు అవకాశం ఉందని తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ధరఖాస్తు చేసుకునేవారి కుటుంబ వార్షికాదాయం రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. 50 వేల లోపు యూనిట్లకు వంద శాతం, లక్ష లోపు యూనిట్లకు 90 శాతం, రెండు లక్షల లోపు యూనిట్లకు ఎనబై శాతం, నాలుగు లక్షల లోపు యూనిట్లకు డెబ్బది శాతం సబ్సిడీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. యూనిట్ వ్యయంలో సబ్సిడీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణంగా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే ధరఖాస్తు చేసుకొని ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ కమిషనర్ తెలిపారు.

# పదోన్నతుల తోనే పోలీసులకు గుర్తింపు

## - 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి
## - పదోన్నతి తో మరింత బాధ్యత పెరుగుతుంది - పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా



గోదావరిఖని, ఏప్రిల్ 02: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా కమిషనరేట్ కార్యాలయం లో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎఓ శ్రీనివాస్ , ఆర్ ఐ శ్రీనివాస్, సూపరిండెంట్ లు సందీప్,మనోజ్ కుమార్,సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గుడేటి రెడ్డి యువజన సంఘం అధ్యక్షునిగా బద్దం సంజీవ్ రెడ్డి



రాయికల్ ఏప్రిల్ 02 (ప్రజా కలం ప్రతినిధి) రాయికల్ పట్టణంలోని గుడేటిరెడ్డి యువజన సంఘం అధ్యక్షునిగా బద్దం సంజీవ్ రెడ్డి ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా వెల్మ లింబాద్రి,వెల్మ పెద్దిరెడ్డి, కోశాధికారిగా నోముల రాజేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గ, సంఘ సభ్యుల సహకారంతో సంఘం అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు అభినందించారు.

# సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి




రాయికల్ ఏప్రిల్ 02 (ప్రజా కలం) రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి మౌనం పాటిస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు మరిపెల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలను పాపన్న గౌడ్ ఏకం చేశారని, ప్రతి ఒక్కరు సర్వాయి పాపన్న గౌడ్ ను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం అందరికీ స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు ఉత్కం సాయగౌడ్, నాయకులు సామల్ల వేణు, కటిపెల్లి గంగారెడ్డి, కొల్లూరి వేణు, కడార్ల చంద్రశేఖర్, కొడిపెల్లి స్వామి రెడ్డి, నల్ల గంగారెడ్డి, గౌడ సంఘ సభ్యులు, కౌండిన్య యూత్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణపై దృష్టి సారించాలి



రాయికల్ ఏప్రిల్ (ప్రజా కలం) పిల్లల సంరక్షణపై దృష్టి సారించాలని ఐసీడీఎస్ సీడీపీవో మమత అన్నారు. రాయికల్ మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడి కేంద్రంలో ఐసీడీఎస్ సీడీపీవో మమత ఆధ్వర్యంలో రాయికల్ సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో మమత మాట్లాడుతూ ప్రీ స్కూల్ నమోదు శాతం పెంచాలని, పిల్లల ఎదుగుదల ప్రతినెల పర్యవేక్షిస్తూ, తల్లులకు గృహ సందర్శన ద్వారా సలహాలు, సూచనలు అందిస్తూ తక్కువ బరువు ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలుపుతూ, అంగన్వాడి కేంద్రం నుండి అందించే సేవలు ప్రతి కుటుంబం అందుకోవాలని, ఎండాకాలం ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నందున పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని వారికి సరి అయిన పోషకాహారం అందించాలని తల్లులకు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మావతి, రాయికల్ సెక్టర్ అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వత్తులతో సంఘీభావ, శాంతి ర్యాలీ

గోదావరిఖని, ఏప్రిల్ 02: (ప్రజా కలం ప్రతినిధి)

పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి పట్ల న్యాయం చేయాలని కోరుతూ ఇంటర్-డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఐపిఎఫ్) పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో సంఘీభావ, శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక లేబర్ కోర్టు నుండి ప్రారంభమై వికె రెడ్డి, రీగల్ మీదుగా ప్రధాన చౌరస్తా వరకు కొనసాగింది. క్రైస్తవ నాయకులు, పాస్టర్లు, భక్తులు పెద్ద సంఖ్యలో కొవ్వొత్తులు వెలిగించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. అనంతరం దేశవ్యాప్తంగా అన్ని మతాల వారు ఐక్యతగా ఉండాలని, వారి భద్రత, క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు, పాస్టర్లు, విశ్వాసులు పాల్గొని క్రైస్తవుల ఐక్యతను చాటిచెప్పారు. ఆంధ్రప్రదేశ్, రాజమండ్రి ప్రాంతంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐపిఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ బి.రవి పాల్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి.డిల్కెట్, ట్రెజరర్ పాస్టర్ కె.సొలోమన్ రాజు, జాయింట్ ట్రెజరర్ పాస్టర్ డి.గాబ్రియేల్, సిఎస్ఐ పాస్టర్ రెవ లక్ష్మణ్ జాకబ్, ఐపిఎఫ్ పాస్టర్లు పాస్టర్ ప్రకాష్, థామస్, ఇతర పాస్టర్లు, జిమ్మి బాబు, దయానంద్ గాంధీ, విలాసాగరపు శ్రీనివాస్ తదితరులున్నారు.



## ఘనంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం



గొల్లపెల్లి మార్చి 02 ప్రజాకలం ప్రతినిధి గొల్లపెల్లి మండలం వెనుగుమట్ల- బొంకూర్ గ్రామలలో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రోజున ఉదయం ఆలయ అర్చకులు జగన్నాథం పంతులు అధ్వర్యంలో వేద మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.అనంతరం వెంకటేశ్వరస్వామి కళ్యాణం ఆలయ అర్చకులు అంగరంగ వైభవంగా జరిపించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.భక్తులు కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు దాతలు సురభి జ్యోతి - శ్రీనివాసరావు వేదన్ష్ రావు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, దామోదర్ రావు,లింగారెడ్డి, రాజేశ్వర్ రావు,దేవేందర్ గౌడ్, మనోర్ రావు,శ్రీధర్,గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 2: ధర్మపురి బార్ అసోసియేషన్ నూతన కమిటీ ని ఎన్నికల అధికారి అధ్యక్షతన ఇటీవల జరిగినది.ఎన్నికైన నూతన బార్ కమిటీ బుధవారం రోజున జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొనగా ప్రమాణ స్వీకారణ కార్యక్రమం జరిగింది .అధ్యక్షులు గా ఆలుక వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు గా బందెల రమేష్, ప్రధాన కార్యదర్శి గా మామిడాల శ్రీకాంత్ కుమార్, సంయుక్త కార్యదర్శి గా గూడ జితేందర్ రెడ్డి, కోశాధికారి జజాల రమేష్, క్రీడ సంస్కృతిక కార్యదర్శి ఇంద్రకరణ్, గ్రంథాలయ కార్యదర్శి గా సుంకే రాజు, సీనియర్ కార్యవర్గ సభ్యులుగా గడ్డం సత్యనారాయణ రెడ్డి, అప్పాల నిరంజన్,కార్యవర్గ సభ్యులుగా కస్తూరి శరత్ కుమార్, ఒరగంటి చంద్రశేఖర్ లుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఇట్టి కార్యక్రమం లో జగిత్యాలకు చెందిన సీనియర్ న్యాయవాదులైన బెత్తేపు లక్ష్మణ్, మారిశెట్టి ప్రతాప్,కే వేంకటేశ్వర రావ్,ఎర్ర నర్సయ్య,దుమ్మేనా శ్రీనివాస్, రౌత్ రాజేష్,ఏ జి పి ఇమ్మడి శ్రీనివాస్, గంగాధర్, కే గంగరాజం, కార్తీక్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించారు.

## అనాధలకు అండగా నిలిచిన ధర్మారం యోగ సమితి సభ్యులు

ఎండపల్లి, ఏప్రిల్ 02 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన బిటుకు



తిరుపతి అనే వికలాంగుడు ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం తల్లి దూరం కాగా ఇప్పుడు తండ్రి తిరుపతి అనారోగ్యంతో మృతి చెందడంతో వారికి ఉన్న ఇద్దరు పిల్లలు అనాధలుగా మారారు దీంతో మాకు సహాయం అందించాలని ఆ పిల్లల బంధువులు పలు వాట్సాప్ గ్రూపులో తెలపగా స్పందించిన ధర్మారం యోగ సమితి సభ్యులు మారేడుపల్లి గ్రామం లో తిరుపతి నివాసానికి వచ్చి వారి పిల్లలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల తో పాటు గ్రామస్తులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ గురూజీ దంపతులు సుధాకర్-మంజుల, అడ్వొకేట్ సత్యనారాయణ, నాడెం శ్రీనివాస్ గౌడ్,సుందరగిరి పోశెట్టి,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి




బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 2: బుగ్గారం మండలంలోని చిన్నాపూర్ మరియు యశ్వంత్రవుపేట గ్రామంలో ఆయిల్ పాం సాగును ప్రోత్సహించడానికి జిల్లాలోని వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ మరియు లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో ఆయిల్ పామ్ పంట మీద అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జగిత్యాల నియోజకవర్గ ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి మాట్లాడుతూ బుగ్గారం మండలంలో ఇదివరకే 300 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగును చేపట్టడం జరిగింది. కొత్తగా ఆయిల్ పామ్ పంట సాగు చేయడానికి ముందుకు వచ్చే రైతులకు చెట్లను 90 శాతం సబ్సిడీ పై ఇవ్వడం జరుగుతుందని,ప్రస్తుతం ఆయిల్ పామ్ టన్ను ధర రూ. 21,000 ఉందని తెలిపారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి అక్షిత మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని సూచించారు. రైతులు మట్టి నమూనా పరీక్ష నివేదికను అనుసరించి ఎరువులు వేయాలని తెలిపారు.ఇట్టి సమావేశంలో ,మండల వ్యవసాయ అధికారి అక్షిత,ఉద్యాన అధికారి కె. స్వాతి,ఏ ఈ ఓ శ్రీనివాస్ మరియు నవీద్, సెక్రటరీలు సతీష్ మరియు రాజు, లోహియా కంపెనీ ఫీల్డ్ ఎక్సక్యూటివ్ డి.శ్రీయ , చిన్నాపూర్ మాజీ సర్పంచ్ దమ్మ లతాశ్రీ నర్సింగం, రైతులు కర్ర విక్రమ్ రెడ్డి, కొండపల్కల కమలాకర్ రావు, మీనయ్య, యశ్వంత్రావుపేట రైతులు మహేష్, గంగయ్య, రాజయ్య , తదితరులు పాల్గొనడం జరిగింది.


## గుండాల పంచాయతీ సమస్యలు పీఓ దృష్టికి..!

### - నూతన రహదారి మంజూరు చేయండి

### - వినతిపత్రం అందజేసిన సిపిఎం , గిరిజన సంఘం నాయకులు

ప్రజాకలం ప్రతినిధి , ఎటపాక , ఏప్రియల్ 02 : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలోని గుండాల గ్రామపంచాయతీలో నెలకొన్న పలు సమస్యలపై ఎటపాక సీపీయం పార్టీ నాయకులు బుధవారం చింతూరు ఐటీడీఏలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో ఐటిడిఎ పీఓ కు వినతిపత్రం అందజేశారు. పురుషోత్తపట్నం




సెయింట్ ఆన్స్ పాఠశాల నుండి కెవెన్ పురం వరకు రహదారి పూర్తిగా దెబ్బతినడంతో తారురోడ్డు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు , నూతలపాటి సుధాకర్ , తోట. శ్రీనివాసరావు,గిరిజన సంఘం నాయకులు ఇర్పా అజయ్ పిఓ కు వినతిపత్రం అందజేశారు. రహదారి గుంతలు పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిఓ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఐటిడిఎ నుండి గ్రాంట్ మంజూరు చేసి త్వరితగతిన నూతన రహదారుల పనులు ప్రారంభించాలని కోరారు. గుండాల ఇసుక ర్యాంపు పిసా చట్టానికి విరుద్ధంగా నడుస్తుందని , గుండాల గ్రామ అభివృద్ధికి ఇసుక సొసైటీ నిర్వాహకులు , లీజ్ దారులు సహకరించటం లేదన్నారు. మండలంలో కొందరు గిరిజన చట్టాలకు , వోల్టా చట్టానికి విరుద్ధంగా అక్రమంగా ఇసుక , మట్టి తవ్వకాలు జరుపుతున్నారని పిఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో గుండాల పిసా సెక్రటరీ ఇర్ప అజయ్ , గొళ్ళగట్ట పీసా సెక్రటరీ పెనుబల్లి భీష్మారావు , గుండాల వార్డ్ మెంబర్ నూతలపాటి సుధాకర్ , గొళ్ళగట్ట వార్డ్ మెంబర్ పి చలపతి , సీఐటీయూ నాయకులు తోట శ్రీను, సీపీఎం పార్టీ సభ్యులు బి ఏడుకొండలు . గొళ్ళగట్ట గ్రామస్తులు వెంకటేష్ , శివ , వెంకట్రావు , బాలు, పవన్, గణేష్ , దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు..

### - అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్ పై చర్యలు
### - రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్
### - పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

గోదావరిఖని, ఏప్రిల్ 02: (ప్రజా కలం ప్రతినిధి)

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బియన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్లు వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని తెలిపారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఆయన పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బియన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనల ను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్**



**పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఎ)నుండి (ఎఫ్) మరియు 22 (2) (ఎ) %ఀ% (బి), %ఀ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-04-2025 ఉదయం 6:00 నుండి 01-05- 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ అన్నారు.

### పిసా నిబంధనలు ఉల్లంఘించిన గిరిజన ఇసుక సొసైటీ

## వీరభద్రవరం గ్రామసభను రద్దు చేయాలి

### - ఏజెన్సీ ప్రాంతంలో పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
### - ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం ఏప్రిల్ 2 (ప్రజాకలం ప్రతినిధి) వెంకటాపురం మండలకేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఏజెన్సీప్రాంతంలో 1996 స్వయం పాలన గ్రామసభ చట్టం స్వర్గీయ డాక్టర్ బి డి శర్మ ఐ ఏ ఎస్ ఆలోచనతో రూపొందిచబడింది ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల ఉపాధి అభివృద్ధి అవకాశాల కోసం ఏర్పాటుచేసిన ఇసుక సొసైటీల చాటున దాగి రాజకీయ దళారులు బినామిలుగా మారిపోయి ఆదివాసి చట్టాలను పాతరేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఏజెన్సీ అధికార పార్టీ నాయకులు అధికార పార్టీ మంత్రి అండదండలు పుష్కలంగా ఉన్నాయని మంత్రి అనుచర్లమంటూ ఏజెన్సీ ప్రాంతంలో హల్చల్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేసి ఆదివాసీ సంక్షేమ చట్టాలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు గిరిజన ఇసుక సొసైటీలో గిరిజనేతరులు అధికార పార్టీ నాయకుల పెత్తనం ఏంటని ప్రశ్నించారు పీసా చట్టంపై ప్రజలందరికీ అవగాహన కల్పించడంలో అధికారులు విఫలంఅయ్యారు పిసా హాబిటేషన్ పరిధిలో ఓటర్లందరితో గ్రామసభ నిర్వహించాలని తెలిపారు వెంకటాపురం గిరిజన ఇసుక సొసైటీల కొరకు ఏర్పాటుచేసిన పీసా గ్రామసభలు 242(డి) నిబంధనలు పాటించ లేదన్నారు. పిసా నిబంధనలు ఉల్లంఘించిన గిరిజన ఇసుక సొసైటీల




గ్రామసభలను రద్దు పరిచి మళ్లీ ఏర్పాటు చేయాలని కోరారు పిసా చట్టం నిబంధనలను ఉల్లంఘించిన వెంకటాపురం ఎంపిడీఒ, ఎంపీఒ, ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలంటే అధికార పార్టీ నాయకుల హస్తం ఆశీస్సులు ఉండాలని ఆరోపించారు.ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ గులాంగిరి చేస్తున్నారని తక్షణమే వీరభద్రవరం పిసా గ్రామసభను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్సకృష్ణ బాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,సందీప్, బొగ్గుల మల్లయ్య,గోపి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనగామ శ్రీ మహమ్మాయిదేవి ఏకామ్రేశ్వరస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు..





గోదావరిఖని, ఏప్రిల్ 02: (ప్రజా కలం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలంలోని పవిత్ర గోదావరినది తీరములోనున్న జనగామ గ్రామములో ఎక్కడా కానరానటువంటి ప్రసిద్ధి చెందిన పుణ్యస్థలము 101 దేవాలయాలు. 101 బావులతో పాడిపంటలతో సస్యశ్యామలమై శతబ్దాల కాలమునాటి అతి పురాతనమైన ఈ దేవాలయం అమ్మలగన్న ముగ్గురమ్మలగన్న మూలపుటమ్మగా భక్తుల పాలిటి కల్పవృక్షమై కాపాడుతున్న శ్రీ మహమ్మయి గా పిలువబడుతున్న శ్రీ కామాక్షి (శ్రీ మహమ్మాయిదేవి) ఏకామ్రేశ్వరస్వామి కళ్యాణ బ్రహోత్సవాలు బుధవారం ప్రధాన అర్చకులు ఏలేశ్వరం వీరాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మనాలి ఠాగూర్ పాల్గొని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ మహమ్మాయిదేవి ఏకామ్రేశ్వరస్వామి స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిపించారు. అనంతరం మనాలి ఠాగూర్ మాట్లాడుతూ.. శ్రీ కామాక్షి దేవి కళ్యాణ మహోత్సవం భక్తులందరికీ ఒక పవిత్రమైన వేడుకగా నిలుస్తుందని ఈ మహోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందదాయకమని ఆమె అన్నారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు చేపట్టిన చర్యలను ఆమె ప్రశంసించారు. భక్తులకు తగిన వసతులు కల్పించేందుకు తాము ఎల్లప్పుడు తోడుగా ఉంటామని పేర్కొన్నారు. అనంతరం అమ్మవారి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించి భక్తులకు ఎలాంటి సౌకర్యం కలగకుండా కావలసిన అన్ని వసతులను అందుబాటులోకి తెచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. అమ్మవారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మారుమ్రోగింది. వేలాదిమంది భక్తులు హాజరై దివ్యమైన మధుర క్షణాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు, భక్తులు మనాలి ఠాగూర్ కు శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నూతి సత్యనారాయణ, వైస్ చైర్మన్ నూతి రాజమౌళి, బొజ్జ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ఏలేశ్వరం శ్రీనివాస్, కోశాధికారి గుండోజు కుమారస్వామి, సెక్రటరీ సీలోజు ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఏలేశ్వరం రవీంద్ర చారి, కట్టా లక్ష్మీనారాయణ తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రాయికల్ ఏప్రిల్ 02 ప్రజా కలం : రాయికల్ 33 కేవి ఫీడర్లో నిర్వహణా పనులు చేపడుతున్న కారణంగా ఈనెల 3 ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 33/11 కేవీ రాయికల్ ఉపకేంద్రం, దీని పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ తుమ్మల నవీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయదారులు, విద్యుత్ వినియోగదారులు ఈ తాత్కాలిక అసౌకర్యాన్ని సహనంతో స్వీకరించి, సహకరించవలసిందిగా కోరారు.

## హెచ్సీయూలోని 400 ఎకరాల భూముల వేలాన్ని ఆపాలి

### - సిపిఎం నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి

తల్లాడ ఏప్రిల్ 02 ( ప్రజా కలం న్యూస్):


సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో 400 ఎకరాల భూముల వేలాన్ని ఆపాలని సిపిఎం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం నిర్ణయాలని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు భూముల వేలాన్ని అడ్డుకున్న విద్యార్థులను పోలీసులు దౌర్జన్య అరెస్టు చేయడంపై ఆగ్రహం



వ్యక్తం చేశారు ప్రభుత్వ భూములు అమ్ముకోవడంతో ఆదాయం సమకూర్చుకోవాలని ప్రభుత్వ ఆలోచన సరైనది కాదని ప్రకృతిని కాపాడాల్సిన ప్రభుత్వాలే ప్రకృతిని నాశనం చేస్తున్నారని దీంతో అడవుల్లో ప్రకృతిని భూమిలో నివసిస్తున్న జంతువులని రోడ్లపైకి వచ్చేలా చేస్తున్నారని చెట్లను పెంచాల్సిన ప్రభుత్వమే చెట్లని కూల్చి ఆ భూమిని ప్రభుత్వ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కార్పొరేట్ సంస్థలకు వ్యాపారానికి అంటగడితే ప్రజల ఆస్తులకు రక్షణ ఎక్కడదని ఆయన ప్రశ్నించారు. దీనిపై పోరాడుతున్న విద్యార్థులకు రక్షణ లేకపోగా వారిపై తప్పుడు కేసులు బనాయించి వారి జీవితాలను అగ్నిగోచరంగా చేస్తున్న ప్రభుత్వాన్ని వారిని నిర్లక్ష్య వ్యవహారాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని దీనిపై వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి హెచ్ సి యు భూములను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, మండల కమిటీ సభ్యులు నల్లమోతు మోహన్ రావు, చల్లా నాగేశ్వరావు, సత్తెనపల్లి నరేష్ షేక్ మస్తాన్ రాజు బోయిన సైదులు, బస్వీరెడ్డి రాములు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూపు1 ఉద్యోగం సాధించిన రాహుల్, సుస్మితాలను సన్మానించిన చల్లా నాగులు..

తల్లాడ ఏప్రిల్,02( ప్రజా కలం న్యూస్ ) రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు 1 ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన తల్లాడకు చెందిన వారిని తల్లాడ మండల బీజేపీ అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో మంగళవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా గోపిశెట్టి సుస్మిత, చింతా రాహుల్ ను ఆయన



శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా చల్లా నాగులు మాట్లాడుతూ కృషి, పట్టుదల, కఠోరశ్రమ ఉంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని యువత ఉద్యోగాల్లో కష్టపడి చదవాలని సూచించారు. తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకొచ్చిన వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలాజీ నాయక్, రాయల రమేష్, ఉద్దగిరి రామారావు, గొల్లమందల నరేష్, చౌడ నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు దగ్గుల నాగిరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, షేక్. యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి:కోలన్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల గ్రామంలోని శ్రీశ్రీ శ్రీ వెంకటేశ్వర, శివ, వీరాంజనేయ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పార్వతీ పరమేశ్వర కళ్యాణంలో బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో ఉండాలని కోరినట్లు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, బాలప్ప, ప్రవీణ్ మహిళ అధ్యక్షురాలు సుజాత యాదవ్, అశ్విని, శోభా రెడ్డి, జయమ్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం అందరికీ చేరాలన్నది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చుడుతున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల మేరకు బుధవారం నియోజకవర్గంలోని 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సూరారం డివిజన్లోని షాపుర్ నగర్, సంజయ్ గాంధీనగర్, రాజీవ్ గాంధీనగర్ చౌక దారుల దుకాణలలో పేద ప్రజల కోసం సన్న బియ్యం అందించే కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రజాక్, సంపంగి వెంకటేష్, సురేందర్, మండవ శివ, యాదమ్మ, అచ్చుమ్మ, అన్నపూర్ణ, అంజలి, దుర్గ, శ్వేత పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు పడొద్దు

తుర్కపల్లి, ఏప్రిల్ 02,(ప్రజాకలం ప్రతినిధి)

కులము ఆదాయము సర్టిఫికెట్ల కోసం ప్రజలు ఇబ్బంది పడొద్దని తహసిల్దార్ దేశ్య నాయక్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన




రాజీవ్ యువ వికాసం పథకం కోసం కులము, ఆదాయం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తుదారులు ఇబ్బంది పడొద్దని అన్నారు. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత జారీచేసిన కుల ధ్రువీకరణ పత్రాలు సరిపోతాయని అన్నారు. ఈ సంవత్సరం కొత్తది అవసరం లేదని అన్నారు. రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయ ధ్రువీకరణ పత్రం ప్రస్తుత సంవత్సరం అవసరం లేదని అన్నారు. రేషన్ కార్డు లేని వారు మాత్రమే కొత్త ఆదాయ ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని అన్నారు . ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులందరికీ కలెక్టర్ ఆదేశానుసారం కులము, ఆదాయము, నివాస ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు అన్ని గ్రామాల్లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించినట్లు రేషన్ డీలర్లు సన్న బియ్యం మాత్రమే అమ్మాలని ,గతంలో మిగిలిన దొడ్డు బియ్యం అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఆర్ ఐ జహంగీర్, అన్ని గ్రామాల కుల పెద్దలు ,యువకులు పాల్గొన్నారు

## సన్న బియ్యం పేదలకు వరం

తుర్కపల్లి, ఏప్రిల్ 02,(ప్రజాకలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. తుర్కపల్లి మండల కేంద్రంలోని రేషన్ షాప్ లో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్ ,ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, పంచాయతీ కార్యదర్శి, సంఘ బంధం అధ్యక్షురాలు, ఫీల్డ్ అసిస్టెంట్స్ రేషన్ కార్డుదారులు, తదితరులు పాల్గొన్నారు



## జైభీమ్, జై బాపు, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం






ప్రజాకలం/ కుత్బుల్లాపూర్(ప్రతినిధి)

రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 7, 8,9 డివిజన్లలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేనస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు పని చేయాలని కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గిసస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి మనం చేసిన పనులను ప్రజలకు వివరించడానికి ఉపయోగపడు తుందన్నారు,

తద్వారా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిర, మధుసూదన్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చౌదరి, ప్రవీణ్, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, జగన్ యాదవ్, శ్రీశైలం యాదవ్, రవి, నాని, వర్మ రాజు, రమేష్, మల్లికార్జున్, గంగాధర్, శ్రీనివాస్, విష్ణు, చిరంజీవి, వాసు, వీరబాబు, రఫాత్, హరియా నాయక్, రాజేందర్, రామ్ చందర్ నాయక్, సాయి, లోకనద్, మురళికృష్ణ, అరవింద్, మధు, భూపతికుమార్, కోటేశ్వర్, రాధా, నవ్య, సురేందర్ రెడ్డి, రవీందర్, హరిబాబు, రఘు, సురేష్, చిన్నకుమార్ యాదవ్, శ్రీనివాస్, బాలాజీ, శ్రీరామ్ రెడ్డి, తులసి దాస్, మౌళీశ్వర్, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రుత్విక్, చింకు, జ్యోతి, విజయ్, మురళి, రామ, లక్ష్మణ్, హరీష్, గౌస్, యశోద, గిరిజ కుమారి, హేమరెడ్డి, సునీత, కరుణ, కోటేశ్వరి పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ సిపిఎం రాస్తారోకో....

వలిగొండ ఏప్రిల్ 2 ప్రజాకలం:హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వ ఆక్రమణ విషయంలో విద్యార్థి సంఘ నాయకులను,సిపిఎం పార్టీ ప్రజాసంఘాల నాయకత్వాన్ని రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం రోజున వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ చెందిన 400 ఎకరాల భూముల విషయంలో అక్రమ వేలం వేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని,యూనివర్సిటీకి చెందిన 1500 ఎకరాల భూమిని వెంటనే యూనివర్సిటీ కి




రిజిస్ట్రేషన్ చేయాలని, యూనివర్సిటీ భూముల రక్షణకై పోరాడుతున్న విద్యార్థి సంఘ నాయకులపై రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసుల్ని ఎత్తువేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి బండి సంజయ్ లు ప్రకటనలు చేయకుండా,400 ఎకరాల భూమిని కాపాడేందుకు పార్లమెంట్లో చర్చ జరపి రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రం ఒత్తిడి తెచ్చే విధంగా వ్యవహరించాలన్నారు,బిజెపి రాజకీయ లబ్ధి కోసం వ్యవహరించకుండా బాధ్యతాయుతంగా యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకి చెందే విధంగా కృషి చేయాలన్నారు. విద్యార్థు లకు పరిశోధనలకు ఉపయోగపడే యూని వర్సిటీ భూములను వేలం వేసే, పర్యావరణాన్ని విధ్వంసం చేసే చర్యలకు స్వస్తి చెప్పాలన్నా రు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి,మండల కమిటీ సభ్యులు కల్యూరి రామచందర్,దుబ్బ లింగం, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయ కులు చేగురి నరసింహ,రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య, ద్యానబోయిన యాదగిరి, వేముల నాగరాజు,మాడుగుల వెంకటేశం, మైసొళ్ల నరేందర్,వనం బాను చందర్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు,

## హెచ్ సి యూ భూమి అమ్మకాలను నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 03, (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ యొక్క 400 ఎకరాల భూమిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకనీ నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం



మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి దుబ్బాక జగన్ ను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూముల అమ్మకాలను నిరసిస్తున్నామని అన్నారు. భూములను ప్రభుత్వం సాగుతున్న కార్యక్రమంలో విద్యార్థుల పైన అక్రమంగా కేసులను ప్రభుత్వం పెట్టించిందని వెంటనే అక్రమ కేసులను ఎత్తివేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ రంగ సంస్థలను గాని ప్రభుత్వంగా భూములను కానీ ప్రభుత్వం కాపాడాలి కానీ ప్రభుత్వమే వాటిని అభివృద్ధి పేరుతో అమ్మకాలు జరుపొద్దని వారు అన్నారు. భూమి యొక్క అమ్మకాలను ప్రభుత్వం విరమించుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు ,పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య ,వడ్డేపల్లి యాదగిరి, నాయకులు జంగారెడ్డి, పాండురంగారెడ్డి ,అనసూయ, సాయి వెంకటేషు ,శ్రీరాములు, సోమయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పర్ పల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

శామీర్ పేట / ఏప్రిల్ 02 ( ప్రజా కలం ప్రతినిధి ) :

శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం చేపట్టారు. బుధవారం శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపల్ ఉప్పర్ పల్లి పరిధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద కీసర మండలం, బండ్లగూడ కు చెందిన అక్షర జూహితా జన్మదినం సందర్భంగా కుటుంబ సభ్యులు బోయినీ మల్లేష్- కౌసల్య దంపతులు, రాజు- వెన్నెల దంపతులు, సాయి శంకర్ - అలేఖ్య దంపతులు, చెరిష్, రక్షన్ వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టగా ఉప్పరపల్లి కి చెందిన బండమీది రవీందర్, లావణ్య దంపతులు అన్నదానానికి సహకరించారు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.



## ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి

శామీర్ పేట / ఏప్రిల్ 02 ( ప్రజా కలం ప్రతినిధి ) :

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పండుగకు వచ్చి




తిరిగి వెళుతున్న సిద్దిపేట జిల్లా, ములుగు మండలం, లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన శిరబోయిన శివమ్మ (70) అనే వృద్ధురాలు బుధవారం శామీర్ పేట బస్ స్టాప్ లో బస్సు ఎక్కడానికి వస్తుండగా నగరం నుంచి దుబ్బాక వెళ్లే ఆర్టీసీ బస్సు శివమ్మను ఢీ కొట్టింది. దీంతో శివమ్మకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషయం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శివమ్మను పరిశీలించారు. శివమ్మ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించిన పోలీసులు మృతదేహానికి పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 02.

2024-2025 సంవత్సరం విద్యార్థులకు మండలంలోని రాయపోల్, బేగంపేట్ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలంలోని పదవ తరగతి పరీక్షలు మార్చి 21 శుక్రవారం నుంచి ఏప్రిల్ 02 బుధవారం వరకు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. రాయపోల్ మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేట్ లో 204 మంది విద్యార్థులు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ నందు 207 మంది విద్యార్థులు 2 కేంద్రాలలో కలిపి 411 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు ముగిసాయన్నారు.





దేశముకి గ్రామంలో క్వారీ గుంతలో పడి ఇద్దరు

# ఇంజనీరింగ్ విద్యార్థులు గల్లంతు

## విద్యార్థుల కోసం గాలింపు చేపట్టిన రెస్క్యూ బృందాలు

భూదాన్ పోచంపల్లి ఏప్రిల్ 03, (ప్రజా కలం ప్రతినిధి)

వినోదం కోసం వెళ్లిన విద్యార్థులు ప్రమాదానికి గురై విషాదాన్ని నింపిన మండల పరిధిలోని దేశ్ముఖి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న వర్గాల శ్రీమన్, చల్ల అక్షయ రెడ్డి, గాదే జతిన్ 18, బొడ్డు శ్యామ్ చరణ్ 18, భరత్, కళాశాలలో మధ్యాహ్నం ఇంటర్నల్ పరీక్షలు అయిపోగానే కళాశాల నుండి బయటకు వెళ్లారు కళాశాల సమీపంలోని క్రషర్ క్వారీ గుంతలో నీరు ఉండటంతో సరదా కోసం నీటిలో సరదాగా గడుపుతుండగా ప్రమాదవశాత్తు హైదరాబాదుకు చెందిన గాదే జతిన్ 18 బొడ్డు శ్యావ్ు చరణ్ 18 లు కాలుజారి నీట మునిగిపోతుండడంతో మిగిలిన స్నేహితులు కాపాడే ప్రయత్నం చేసిన ఫలితం లేక నీటిలో గల్లంతయ్యారు .దీంతో విద్యార్థులు భయంతో పరుగులు తీసి 100 డయల్ ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బంది రెస్క్యూ బృందాలు గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు .ఏసిపి మధుసూదన్ రెడ్డి, సిఐ రాములు , ఎస్సై భాస్కర్ రెడ్డి ,గాలింపు చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు శ్యామ్ చరణ్ ఒక్కగానొక్క కుమారుడు కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.






# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాల అభిషేకం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 02.

పేద ప్రజలకు సన్న బియ్యం ఉచితంగా అందించే పథకానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టారని సిద్దిపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ సిందం శేషికాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా గొప్ప ఆలోచన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యంగా దుబ్బాక అసెంబ్లీ ఇంచార్జ్ చెఱుకు శ్రీనివాస్ రెడ్డి పేద ప్రజలకు 6 కిలోల ఉచిత సన్న బియ్యం అందించిన సందర్భంగా సిద్దిపేట్ యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ లు జి.శామ్ సుందర్ రెడ్డి, సాగర్, జిల్లా ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి, దౌల్తాబాద్ మండలం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పంచమి వినోద్, రాయపోల్ మండల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ తుడుం ప్రశాంత్, రాంబాబు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవం పథకం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 02.

దౌల్తాబాద్ మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే నిరుపేద కుటుంబాలు కూడా సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని, చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు. మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, పడాల మల్లేశం, సంపత్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 108 బంగారు పుష్పాలతో అష్టదళ పాదపద్మార్చన

## స్వర్ణగిరిలో శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం.. స్వర్ణగీరీశున్ని చూసి ఆనంద పరవశులై భక్తులు..

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 02 ప్రజా కలం ప్రతినిధి

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో బుధవారం రోజు ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. బుధవారం సందర్భంగా స్వామివారి పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో స్వామి వారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి



నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని చూసి ఆహా ఏమి ఈ భాగ్యము శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం చూసిన కనులు పండుగ చూడని కనులు దండగ అంటూ కొనియాడారు. స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3200 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.

అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీవ్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివగా భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. బుధవారం రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర పెట్రోల్ బంక్ ప్రారంభం

గజ్వేల్:02 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నుండి ముట్రాజ్ పల్లి వెళ్లే రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర పెట్రోల్ బంక్ బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. పెట్రోల్ బంక్ యాజమాన్యం గుంటుకు యాదగిరి, నాగలక్ష్మి, వెంకటేశం యాదమ్మ, నర్సింలు వెంకటమ్మ, భారత్ నీలిమ ప్రశాంత్ భవాని, రమేష్ సుమలత, కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు అభినందనలు తెలిపిన కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ. అనంతరం వారు మాట్లాడుతూ గుంటుకు యాదగిరి వ్యాపారంలో మంచి అనుభవం కలిగిన వ్యక్తి అని వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో నూతనంగా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, పెట్రోల్ బంక్ ప్రారంభించిన యాజమాన్యానికి అభినందనలు తెలుపుతూ వినియోగదారుల మన్నన పొందే విధంగా, పెట్రోల్ బంక్ నిర్వహించి వ్యాపారంలో రాణించాలని సూచించారు



# జీవిత బీమా ఏజెంట్ బసవరాజుకు ఘనంగా సన్మానం

సంగారెడ్డి ఏప్రిల్ 2 ( ప్రజా కలం ప్రతినిధి)

జీవిత బీమా సంస్థ లో నాయికోటి బసవరాజ్ ఏజెంట్ ఆర్థిక సంవత్సరం మార్చి 31 నాటికి 201 పాలసీలు పూర్తి చేసుకుని బ్రాంచ్ నుండి ద్విశతకవీరుడుగా నిలిచిన ఏకైక వీరుడిగా



అత్యధిక పాలసీలు చేశారు క్లియ లీడర్ శ్రీ ఎం. ఆగమప్ప టీం సంగారెడ్డి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు బ్రాంచి మేనేజర్ మారుతి రావు చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాంచీలో పనిచేసే ఏజెంట్లు అందరూ అత్యధిక పాలసీలు చేసి క్లబ్ నెంబర్లు గా ఉండాలని ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని బీమా ఏజెంటు అంటే ఒక గొప్ప వ్యక్తి అని ప్రతి ఒక్కరు ఏజెంట్ బసవరాజు ను ఆదర్శంగా తీసుకొని సంగారెడ్డి బ్రాంచీలో పనిచేసే ఏజెంట్లు అందరూ అత్యధిక పాలసీలు చేస్తూ గొప్ప వ్యక్తులుగా ఉండాలని చెప్పారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సతీష్ కుమార్ ఏవో రఘునందన్ హెచ్ జి ఏ లు రాజా రామ్ రెడ్డి సాయి జ్యోతి సీనియర్ జీవిత బీమా ఏజెంట్లు సుఖానంద రెడ్డి రమేష్ బాబు తదితరులు ఉన్నారు

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

## బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 02.

ఇటీవల అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మండల కేంద్రం రాయపోల్ గ్రామానికి చెందిన మహమ్మద్ షాదుల్లా, అలాగే మండల పరిధిలోని తిమ్మక్కపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్లా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ బుధవారం బాధిత కుటుంబాలను పరామర్శించి, నిత్యవసర సరుకులను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల కోఆప్షన్ పర్వేజ్, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, నాయకులు చింతకింది మంజూరు, ఇప్ప దయాకర్ తదితరులు పాల్గొన్నారు.





# పేదల కడుపు నింపడానికే సన్న బియ్యం పంపిణీ

## మండల స్పెషల్ ఆఫీసర్ బాబు నాయక్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 02.

పేదల కడుపు నింపడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని అమలు చేస్తున్నారని మండల ప్రత్యేక అధికారి, గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, రాయపోల్ తాసిల్దారు శ్రీనివాస్ లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాయపోల్ చౌక ధర దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాను ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టారెడ్డి, డీలర్ హరిబాబు, ఉపేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రేషన్ షాప్‌లో నరేంద్ర మోడీ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలి

## కేంద్ర ప్రభుత్వం ఉచితంగా నిత్యావసర సరుకులు పంపిణీ బాలాపూర్ మండల తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణా రెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి

బాలాపూర్ ఏప్రిల్ 02, (ప్రజా కలం)

ప్రతి రేషన్ షాప్‌లో నరేంద్ర మోడీ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలని బడంగ్ పేట మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణా రెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి గారి ఆధ్వర్యంలో బాలాపూర్ మండల తహసిల్దార్ కి ప్రత్యేక వినతిపత్రం అందజేయడం జరిగింది.ముఖ్యంగా ప్రతి రేషన్ షాప్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా లక్షలాది పేదలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా నిత్యావసర సరుకులు అందజేస్తున్నందున, ఈ పథకం గురించి అవగాహన కల్పించేందుకు మోడీ గారి చిత్రపటం రేషన్ షాపుల్లో ఉండాలని అభిప్రాయపడ్డారు.అదేవిధంగా, రేషన్ డీలర్లు సరుకులు పంపిణీ చేసిన వెంటనే లబ్ధిదారులకు పూర్తి వివరాలతో కూడిన రసీదు అందించాల్సిందిగా ఎమ్మార్వో గారిని కోరారు. ఈ రసీదులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా స్పష్టంగా ఉంది కావున రసీదు తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల కొన్ని రేషన్ షాప్‌లలో రసీదు ఇవ్వకుండా సరుకులు మాత్రమే పంపిణీ జరుగుతోందని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.భారతీయ జనతా పార్టీ ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ప్రతి లబ్ధిదారుడు రేషన్ తీసుకున్నపుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించింది. ప్రతి రేషన్ షాపుల్లో మోడీ గారి చిత్రపటాన్ని 15 రోజుల్లో ఏర్పాటు చేయాలని, ఇది అమలు కాకుంటే బాలాపూర్ మండల కార్యాలయం ఎదుట భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోచ నాయకులు నడిగూడ యాదగిరి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అనిత ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, గూడెపు ఇంద్రసేన, సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు, తీగల సురేందర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, అరవింద్, బంగారు రాహుల్, భరత్ ముదిరాజ్, సైదులు,లక్ష్మీనారాయణ, ప్రవీణ్ గౌడ్, యాతం వెంకటేష్, తోట ఆరేందర్ రెడ్డి, బంగారు బాలకృష్ణ, మల్లెల మహేందర్, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.



# కొండెక్కిన కోడికూర ధర

- ఎండల తీవ్రత దృష్ట్యా ఉత్పత్తి తగ్గడమే కారణం
- ప్రస్తుతం కిలో చికెన్ 280 నుంచి 300 రూపాయలు
- చికెన్ ప్రియులకు తప్పని ధరాభారం!

ప్రజా కలం ప్రత్యేకం..





ఎల్లారెడ్డి ఏప్రిల్ 02 ప్రజా కలం ప్రతినిధి : ప్రస్తుతం చికెన్ ధరలకు రెక్క లొచ్చాయి. వారం రోజుల వ్యవధిలోనే చికెన్ ధరలు అమాంతంగా పెరిగి పోయాయి. కిలో చికెన్‌పై ఏకంగా సుమారు 100 రూపాయలు పెరగటం గమనార్హం. వారం కింద.. రూ.200 నుంచి 220 వరకు పలికిన కిలో చికెన్ ధర ఇప్పుడు.. అర కిలో మటన్ కొనెంత స్థాయికి పెరగటం సామాన్యులను బెంబె లెత్తిస్తోంది. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో చికెన్ ధరలు అమాంతం పెరుగుతున్నాయి. వారం రోజుల్లోనే చికెన్ ధరలు కొండెక్కి కూర్చున్నాయి. ఎండలతో పాటు చికెన్ రేట్లు కూడా మండిపోతూ.. సామాన్యులను బెంబే లెత్తిస్తున్నాయి. గత వారంలో హైదరాబాద్ లాంటి ప్రధాన పట్టణాల్లో కిలో చికెన్ (స్కిన్ లెస్) ధర రూ.200 నుంచి రూ.220 వరకు పలికింది. ఇక.. విత్ స్కిన్ అయితే.. కేవం రూ.180 నుంచి రూ.200 మాత్రమే. కాగా ఇప్పుడు కిలో చికెన్ ధర పెడితే గ్రామాల్లో అర కిలో మటన్ వచ్చే పరిస్థితి ఉంది.

ప్రస్తుతం మార్కెట్‌లో కిలో చికెన్ (స్కిన్ లెస్) రూ.300 వరకు పలుకుతుంది. స్కిన్‌తో అయితే.. రూ.280 ఉ ంది. పెరిగిన చికెన్ ధరలు చూసి చికెన్ ప్రియులు నోరెళ్లబెడుతున్నారు. వారంలోనే ధరలు ఇంతలా పెరగటం చూసి.. ఆశ్చర్యపోతున్నారు. ఏపీలోని ప్రధాన పట్టణాల్లోనూ చికెన్ ధరలు ఇలాగే మండిపోతున్నాయి.

**తగ్గుముఖం పట్టిన కోడిగుడ్ల ధరలు...**

ఓవైపు చికెన్ ధరలు అమాంతంగా పెరిగిపోతుంటే.. మరోవైపు.. నిన్నమొన్నటి వరకు పెరుగుతూ పోయిన కోడి గుడ్ల ధరలు మెల్లిగా తగ్గుముఖం పట్టాయి. గత వారంలో రూ.7 పలికిన కోడిగుడ్డు... ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో 5 రూపాయలు పలుకుతోంది. అయితే.. కోడి గుడ్ల ధరలు ఇంతకన్నా తగ్గే ఛాన్స్ లేదని పౌల్ట్రీ రైతులు చెప్తున్నారు. అయితే.. చికెన్ ధరలు మాత్రం ఎండలు పెరిగే కొద్దీ మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు. ఎండలు పెరుగుతుంటే.. కోళ్లు చనిపోయే ప్రమాదం ఉందని.. దీంతో కోళ్ల లభ్యత తగ్గి చికెన్ ధరలు పెరిగే అవకాశం ఉందని పలువురు వ్యాపారులు విశ్లేషిస్తున్నారు.

**చికెన్ రేట్లు పెరగడానికి కోళ్ల దాణా ధరలు పెరగటం కూడా ఓ కారణం...**

చికెన్ రేట్లు పెరగడానికి కోళ్ల దాణా ధరలు పెరగటం కూడా ఓ కారణంగా చెప్తున్నారు ఫౌల్ట్రీ రైతులు. కోళ్ల దాణా ధరలలో పెరుగుదల కారణంగా ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా పెరిగాయని వారు చెప్తున్నారు. కోళ్ల దాణాలో ఉపయోగించే సోయా, మొక్కజొన్న వంటి పంటల దిగుబడి పడిపోవడంతో.. మార్కెట్‌లో వీటి ధర పెరిగిపోతోంది. దీంతో చికెన్ ధర కూడా అమాంతంగా పెరిగి పోయింది. అలాగే వేసవిలో నీటి కొరత, తీవ్రమైన వేడి కారణంగా పౌల్ట్రీ ఫామ్‌లలో ఉన్న కోళ్లు మృత్యువాత పడుతున్నాయని.. దీంతో కోళ్ల పెంపకం చాలా కష్టమైపోయిందని చెప్తున్నారు. దీంతో కోళ్ల సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. అదనంగా పెరిగిన రవాణా ఖర్చులు కూడా ధరల పెరుగుదలకు కారణం అవుతున్నాయని చెప్పారు. ఏదేమైనా చికెన్ ప్రజలకు పెరిగిన ధరలు కాస్త ఇబ్బంది కలిగించడం వాస్తవం.



## బీజేపీ విధానాలను వ్యతిరికించిన కాంగ్రెస్

# కంటోన్మెంట్ లో పాదయాత్ర

**కంటోన్మెంట్ ఏప్రిల్ 2 ప్రజా కలం ప్రతినిధి**

రాజ్యాంగ విలువలను తెలియ చేస్తూ చేపట్టిందే జై బాపూ– జై భీం– జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర అని స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్పష్టం చేశారు.భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపూ– జై భీం– జై సంవిధాన్ అభియాన్ లో కార్యక్రమాన్ని కంటోన్మెంట్ నియోజకవర్గంలో తలపెట్టారు.

ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఆర్యవైశ్య ఛైర్ పర్సన్ కల్వ సుజాత ముఖ్య అతిధిగా పాల్గొని,స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ తో కలిసి పాదయాత్ర నిర్వహించారు.బాపూజీ నగర్ లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించిననేతలు బోయిన్ పల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి పూమాల వేసి,బిజెపి అవలంబిస్తున్న రాజ్యాంగ,దళిత వ్యతిరేక విధానాన్ని ఎండగట్టారు.400 సీట్లు వస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తామని, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా డా.బిఆర్ అంబేద్కర్ ను పార్లమెంటులో అవమానించారని ఈ సందర్భంగా వారు ఆరోపించారు.

దేశంలో బిజెపి కుల,మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి విభజన రాజకీయాలు చేస్తుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ విమర్శించారు. కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు జరిగి పదేళ్లు దాటినా ఎన్నికలు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. బోర్డు ను నామినేటెట్ మెంబర్ తో నడుపుతూ ప్రజాస్వామ్యన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన మండి పడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# కేసు దర్యాప్తు సమయంలో అందరి సహకారం కావాలి: జెస్సికా పగడాల

## మీడియా ప్రచారాల పై ఆవేదన, పాస్టర్ ప్రవీణ్ ప్రతిష్టకు భంగం



కంటోన్మెంట్: ఏప్రిల్ 2 ప్రజా కలం ప్రతినిధి.

పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం పై పూర్తి దర్యాప్తు చేపట్టి ప్రభుత్వం త్వరితగతినా నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము దర్యాప్తు చేపట్టిన అధికారులకు విన్నవించారు. ప్రభుత్వానికి అధికారులకు తాము కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పాస్టర్ ప్రవీణ్ సతీమణి జెస్సికా పగడాల స్పష్టం చేశారు.దర్యాప్తు జరుగుతున్న సందర్భంగా, స్వయంగా దర్యాప్తు చేస్తున్న వారందరికి విజ్ఞప్తి చేశారు. ఇటువంటి పక్షపాతం లేకుండా నిజాలను బయటపెట్టాలని ఈ కేసుకు సంబంధించి అధికారులకు విజ్ఞప్తి చేశారు.మరోవైపు ఆయన మరణం తరువాత అనేక కోణాల్లో వీడియోలను పోస్ట్ చేస్తూ, అనేక అనుమానాలు, అనేక ప్రశ్నలు లేవనెత్తే విధంగా వెలుగు చూస్తున్నాయని ఆమె స్పష్టం చేశారు.ఇలాఎవరికి వారు ఇష్టాను సారంగా వీడియో పోస్ట్ లు చేస్తున్నారని,ఈ కారణంగా ఆయన ప్రతిష్టను దెబ్బతీసే ప్రమాదం ఉందిని గుర్తు చేశారు. కొంతమంది యూట్యూబర్లు, రాజకీయ నాయకులు ప్రవీణ్ మరణంపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొందరు దీనిని మతపరంగా, రాజకీయపరంగా వినియోగించు కుంటున్నారని ఆరోపించారు. మత సామరస్యాన్ని కాపాడాలి.జెస్సిక పగడాల పాస్టర్ ప్రవీణ్ సమాజంలో మత సామరస్యాన్ని కాపాడాలని భావించేవారని,ఆయన సేవలను గౌరవించేందుకు దయచేసి ఇటువంటి కార్యకలాపాలను నిలిపివేయాలని కోరారు.ఇక ప్రభుత్వ దర్యాప్తుపై తమకు నమ్మకం ఉ ందని,దయచేసి మత సామరస్యాన్ని భంగం కలిగించ వద్దని పేర్కొన్నారు.



# తప్పుడు పత్రాలు చూపి నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోండి

మల్కాజిగిరి,ఏప్రిల్02,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి నియోజకవర్గం, నేరేడ్మెట్ డివిజన్ ఆర్ కె పురం లోని శక్తి నగర్ లో సర్వే నెంబర్ 211 లోని సుమారు 2000గజాల స్థలం లో తప్పుడు పత్రాలు కు నిర్మాణ అనుమతులు ఇచ్చారని బాధితులు జిహెచ్ఎంసి అధికారులపై మండిపడ్డారు. 1984లో తాము సర్వే 211 నంబర్లు లో 2000గజాల స్థలాన్ని కొనుక్కున్నామని , కొందరు వ్యక్తులు ఇట్టి స్థలంపై తప్పుడు పత్రాలతో అనుమతులు పొందారని, పత్రాలలో ఒక ఇంటి నెంబర్ పొందుపరిచి మరో ఇంటి నెంబర్ పై అనుమతులు తీసుకున్నారని ,జిహెచ్ఎంసి జోనల్ అధికారులు తప్పుడు పత్రాలతో అనుమతులు ఇచ్చారని బుధవారం బాధితుడు మహర్షి మల్కాజిగిరి జిహెచ్ఎంసి కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ మండిపడ్డారు.ఇంటి అనుమతులు జారీ చేయడంలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని దీనిపై తక్షణమే విచారణ జరిపించి అనుమతులు రద్దు చేయాలని జోనల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని బాధితులు ఆరోపించారు.జిహెచ్ఎంసి అధికారులు ఇప్పటికైనా స్పందించి తమ ఫిర్యాదు పై విచారణ జరపాలని ఎలాంటి విచారణ జరపకుండా అనుమతులు జారీ చేసిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# పేదలు సన్న బియ్యాన్ని వినియోగించుకోవాలి

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్కాజిగిరి,ఏప్రిల్ 2(ప్రజా కలం ప్రతినిధి)

సన్న బియ్యం పథకం పేదలకు వరప్రదాయని అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కుషాయిగూడ పారిశ్రామిక వాడలోని 94 నెంబర్ రేషన్ షాపులో జిల్లా సివిల్ సప్లై అధికారిణి ఎల్. సరిత తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సన్న బియ్యం పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి మహిళలకు బియ్యం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు కార్మికులు అధికంగా నివసించే ఉప్పల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్క కుటుంబం సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారులు టి.సంధ్య, సీనయ్య,చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి,నాయకులు నేమూరి మహేష్ గౌడ్, కుషాయిగూడ పారిశ్రామిక వాడ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు యాదయ్య, విద్యాసాగర్,పనగట్ల చక్రి, గంప కృష్ణ,సారా అనిల్ ముదిరాజ్,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,కనకరాజు గౌడ్,సారా వినోద్ ముదిరాజ్,బివి నరసింహారెడ్డి,వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు,రేషన్ డీలర్లు, ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మల్కాజిగిరిని అన్ని విధాల అభివృద్ధి చేసుకుంటాం

## మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి,ఏప్రిల్02(ప్రజా కలం ప్రతినిధి)

బిఆర్ఎస్ పార్టీ నుంచి మల్కాజిగిరి ఎమ్మెల్యేగా ఉన్నందుకు చాలా గర్వంగా ఉందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని దాదాపు 15 చలివేంద్రాలను ప్రజల దాహాన్ని తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు వారు చెప్పారు.భారీగా కార్యకర్తలు,నాయకులతో బైక్ లతో ర్యాలీగా వెళుతూ ఈస్ట్ ఆనందబాగ్,సఫిల్గుడా, గౌతమ్ నగర్,మల్కాజిగిరి చౌరస్తా లలో చలివేంద్రాలను స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ విధంగా అరుంధతి ఆస్పటల్ ద్వారా వైద్యాన్ని అందిస్తూ సేవ చేసుకుంటున్నానో అదే స్ఫూర్తితో మా నాయకులు కూడా నియోజకవర్గంలో పాదాచారులకు,ప్రజలకు దాహాన్ని తీర్చేందుకు స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి సేవ చేయడం చాలా ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు.మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటామని వాజ్పేయి నగర్ రైల్వే బ్రిడ్జి,అల్వాల్ జనప్రియ అపార్ట్మెంట్స్ వద్ద,తుర్కపల్లి రైల్వే బ్రిడ్జిలకు ఆమోద ముద్ర లభించిందని పనులు త్వరలో ప్రారంభమవుతాయని మల్కాజిగిరి నియోజకవర్గం లో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించుకొనున్నట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మురుగేష్, జెసి వెంకన్న,శ్రీరామ్ ఉపేందర్,చిన్న యాదవ్, నర్సింగరావు,శేఖర్ గౌడ్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com